**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 210 | ఆదివారం, మార్చి 2, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




# 24 గంటల్లో బయటికి!

ఒకచోట నలుగురు, మరోచోట నలుగురు ఉన్నట్టు ఆనవాళ్లు

ఆదివారం సాయంత్రానికి నలుగురిని వెలికితీసే అవకాశం

మిగతా వారి కోసం మరో రెండు రోజులు పట్టవచ్చంటున్న నిపుణులు

మట్టి, బురదను తొలగించిన కొద్దీ ఉబికివస్తున్న ఊట నీరు

సహాయక చర్యల్లో వేగం పెంచిన రెస్క్యూ బృందాలు

పరిస్థితిని సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, జూపల్లి

నాగర్‌కర్నూల్: ఎస్‌ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది కార్మికుల్లో నలుగురిని ఆదివారం బయటకు తీసే అవకాశం కనిపిస్తోంది. ప్రమాద స్థలంలో ఒకచోట నలుగురు, మరోచోట నలుగురు కార్మికుల ఆనవాళ్లను గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జీపీఆర్ ) గుర్తించింది. సొరంగం పైకప్పు కూలిపడిన సుమారు 150 మీటర్ల స్థలంలో ముందు భాగంలో నలుగురు, చివరి భాగం (ఎండ్ పాయింట్)లో నలుగురు ఉన్నట్టుగా 'నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జీఆర్‌ఐ)' నిపుణులు అంచనా వేశారు. ముందు భాగంలో ఉన్న నలుగురిని బయటికి తీసేందుకు సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలతో మ్యాన్యువల్‌గా తవ్వకాలు చేపట్టారు. కొన్ని గంటల్లోనే వీరిని వెలికితీసే అవకాశం ఉందని తెలిసింది. ఇక చివరి భాగంలో ఉన్న నలుగురు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) హెడ్‌కు సుమారు 15 మీటర్ల వెనకాల చిక్కుకొని ఉన్నట్టుగా భావిస్తున్నారు. అక్కడ సుమారు 18 అడుగుల ఎత్తున మట్టి, శిథిలాలు పేరుకుని ఉండటంతో.. అక్కడున్న నలుగురిని బయటికి తీసేందుకు ఒకటి, రెండు రోజులు పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు.

**బురద, ఊట నీటితో ఆటంకం..**

సొరంగం పైకప్పు కూలిన ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)

# ఇక క్రమం తప్పకుండా కార్యకర్తలను కలుస్తా

## జీడీ నెల్లూరులో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం

కార్యకర్తల వల్లే ఎన్నికల్లో విజయం దక్కిందని వ్యాఖ్యలు

వైసీపీ నేతలకు సాయం చేస్తే పాముకు పాలు పోసినట్టేనని స్పష్టీకరణ




చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో నేడు పేదల సేవలో కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలను చూస్తే తనకు కొండంత ధైర్యం వస్తుందని అన్నారు. గత 8 నెలలుగా పరిపాలనలో నిమగ్నమయ్యానని, అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయానని వివరణ ఇచ్చారు. మళ్లీ ఇన్నాళ్లకు కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. "30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా. ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురి తప్పాం తప్ప జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వై నాట్ 175, వై నాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు.? మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకుని ఉంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈసారి మనం పకడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందుల పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలేదు గానీ, వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం" అని వివరించారు.

**ఆ రోజు టీడీపీని నేనే ఓడించుకున్నా**

2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నా. రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని (కార్యకర్తలను) పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో

(మిగతా 2వ పేజీలో)



# యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**నేటి నుండి మార్చి 11వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు**

**ఆలయ గోపురానికి బంగారు తాపడం అనంతరం మొదటి బ్రహ్మోత్సవాలు**

**గర్భాలయంలోని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నేడు ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతాయి. ఆలయ గోపురానికి బంగారు తాపడం అనంతరం వచ్చిన బ్రహ్మోత్సవాలు ఇవి. ఈ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. మొదటిరోజు శ్రీ విష్వక్సేనారాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం పూజలు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదట గర్భాలయంలోని స్వయంభు నారసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

# సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

**దేశానికే రోల్ మోడల్‌గా నిలవాలి .. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష**

**స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్ ఆవిష్కరణ .. 31న స్కూల్‌ను ప్రారంభించనున్న సీఎం**



హైదరాబాద్: సైనిక్ స్కూళ్ల తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను కూడా దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని, క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో పోలీస్, యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నెలకొల్పాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. స్కూల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్టు

(మిగతా 2వ పేజీలో)



# ఈసారి మంటలే.. మించిపోనున్న వేసవి ఉష్ణోగ్రతలు

**రాష్ట్రంలో సాధారణాన్ని మించిపోనున్న వేసవి ఉష్ణోగ్రతలు**

**వరుసగా ఎక్కువ రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే చాన్స్**

హైదరాబాద్: రాష్ట్రంలో ఈసారి ఎండలు మండిపోనున్నాయి. వడగాడ్పులూ తీవ్రరూపం దాల్చనున్నాయి. ఈ వేసవి సీజన్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దేశవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు 2025 మార్చి నుంచి మే నెల వరకు వేసవి సీజన్‌కు సంబంధించిన అంచనాలను శనివారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం విడుదల చేసింది. ఈ ఎండాకాలంలో వరుసగా ఎక్కువ రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. సాధారణంగా వేసవిలో నాలుగైదు రోజుల పాటు సాధారణం కంటే

(మిగతా 2వ పేజీలో)

# 24 గంటల్లో బయటికి!

సుమారు 18 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు మట్టి, బురద, శిథిలాలు పేరుకుని ఉన్నాయి. అందులో కాంక్రీట్ సెగ్మెంట్లు, టీబీఎం భాగాలు, రాళ్లు, మట్టి కాకుండా అసాధారణ అవశేషాలు ఉన్న స్పాట్లను జీపీఆర్ గుర్తించింది. ఆయా చోట్ల మ్యాన్యువల్‌గా తవ్వకాలు చేపట్టగా.. తవ్విన కొద్దీ ఏర్పడుతున్న బురద, ఊట నీటితో ఇబ్బంది ఎదురవుతోంది. సొరంగంలో నిమిషానికి సుమారు 5 వేల లీటర్ల సీపేజీ వస్తుండటంతో పది పంపులతో డీవాటరింగ్ పనులు చేపడుతున్నారు. హైడ్రాకు చెందిన మినీ డోజర్‌తో బురదను తొలగిస్తున్నారు. కన్వేయర్ బెల్టు మరమ్మతుకు మరో 2 రోజులు: సొరంగంలో 13 కిలోమీటర్ల వరకే లోకో ట్రైన్ వెళ్లగలుగుతోంది. అక్కడి నుంచి మినీ డోజర్ ద్వారా బురద, మట్టి తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ప్రమాద స్థలానికి ముందు 200 మీటర్ల వరకు చేరుకునేందుకు రెస్క్యూ సిబ్బంది సిద్ధం చేసిన ఫ్లోటింగ్ బెల్టు మీదుగా నడిచి వెళుతున్నారు. ఈ శిథిలాలు, మట్టి తొలగించేందుకు కన్వేయర్ బెల్టు అందుబాటులోకి రాక ఆలస్యం అవుతోంది. కన్వేయర్ బెల్టు ఎండ్ పార్ట్ వద్ద మెషీన్ పూర్తిగా ధ్వంసం కావడం, బెల్టును తిరిగి వినియోగంలోకి తేవాలంటే కొత్త ఫౌండేషన్ వేయాల్సి ఉండటంతో.. ఇందుకోసం మరో రెండు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు.



### ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ..

సహాయక చర్యల్లో ఆధునిక సాంకేతికతను, పరికరాలను వినియోగిస్తున్నారు. శిథిలాల్లో అవశేషాలను గుర్తించేందుకు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జీపీఆర్), మానవ రక్తం ఆనవాళ్లను గుర్తించే ఆక్వా–ఐ, ప్రోబోస్కోప్, టీబీఎం విడిభాగాలు, శిథిలాలను కట్ చేసేందుకు అల్ట్రా థర్మికల్ కటింగ్ మెషీన్, ప్లాస్మా కట్టర్స్, సొరంగంలోని బురద, మట్టిని తొలగించేందుకు ఆర్మీకి చెందిన రెండు మినీ బాబ్ క్యాట్ మెషీన్లు, ఎస్కవేటర్‌ను వినియోగిస్తున్నారు. టన్నెల్ లోపల సహాయక చర్యలను ఆర్మీ కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ ఐజీ మోహ్సెన్ షహది పర్యవేక్షిస్తున్నారు. శనివారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, ఎన్‌జీఆర్ఐ నిపుణులతో సమీక్షించారు.

### డాక్టర్‌గా చెబుతున్నా.. వాళ్లు బతికుండే అవకాశం లేదు: ఎమ్మెల్యే వంశీకృష్ణ

సొరంగంలో కార్మికులు మట్టి, బురద, శిథిలాల కింద కూరుకుపోయారని.. ఒక డాక్టర్‌గా చెబుతున్నానని, వాళ్లు బతికి ఉండేందుకు అవకాశం లేదని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. కార్మికులను బయటికి తీసేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామని.. ఒకట్రెండు రోజుల్లో బయటికి తీసే అవకాశం ఉందని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సొరంగంలో కుప్పకూలిన ప్రాంతానికిపైన భూఉపరితలం వద్ద 'నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్జీఆర్ఐ)' అధికారులు సర్వే చేపట్టారు. ఈ ప్రాంతానికి సమీపంలో మల్లెల తీర్థం జలపాతం ఉండటం, దానికి నల్లవాగు (ఏనిగే)కు మధ్యలో సుమారు 400 మీటర్ల లోతున టన్నెల్‌లో ప్రమాదం జరగడంతో… టన్నెల్‌లో భారీగా నీటి ఊటకు కారణాలపై పరిశీలన చేపట్టారు. అయితే ఎన్జీఆర్ఐ పరికరాల ద్వారా 150 మీటర్లలోతు వరకు మాత్రమే మట్టి పొరలు, రాళ్ల ఆకృతుల వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. సొరంగం 400 మీటర్ల లోతులో ఉన్న నేపథ్యంలో… పరిశోధించేందుకు 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)' చెందిన నిపుణులు ఆదివారం రంగంలోకి దిగనున్నారు.

### వెళ్లి చూస్తే పరిస్థితి ఎంత క్లిష్టమో తెలుస్తుంది: మంత్రి జూపల్లి కృష్ణారావు

సొరంగంలో చిక్కుకున్న 8 మందిని బయటికి తీసే చర్యల్లో పురోగతి కనిపించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శనివారం దోమలపెంట సొరంగం వద్ద మంత్రి ఉత్తమ్‌తో కలసి అధికారులతో సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. లోపల చిక్కుకున్న కార్మికులు బతికి ఉండే అవకాశం 99శాతం లేదన్నారు. రెస్క్యూ బృందాలు ప్రమాదంలో పడొద్దన్న ఉద్దేశంతో జాగ్రత్తగా పనులు చేపడుతున్నామని, అందుకే ఆలస్యం అవుతోందని జూపల్లి తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యమంటూ విమర్శలు చేస్తున్నవారు ఒకసారి టన్నెల్‌లో ప్రమాదస్థలానికి వెళ్లి చూస్తే.. పరిస్థితి ఎంత కష్టంగా ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు.

# ఇక క్రమం తప్పకుండా కార్యకర్తలను కలుస్తా

అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి 10 ఏళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు. 2014–2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు… కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే. మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తిలో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను.

### నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు

మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈసారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. ప్రభుత్వంలో ఉన్న మనం ప్రజల కోసం ఏం చేస్తున్నామో చెప్పడానికి కూడా సోషల్ మీడియా ఒక ఆయుధం…ప్రజలకు సమాచారం త్వరగా చేరవేయడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.

### వారికి మేలు చేస్తే పాముకు పాలు పోసినట్టే

వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకారం చేసే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయం నేతలకు నేరుగా, గట్టిగా చెబుతున్నా. వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లే. శ్రేణులు కూడా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు కాకుండా నాయకత్వం కింద పనిచేయాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు వన్ టైంగా చూసుకోవద్దు. మీరు రాజకీయాల్లో ఉన్నన్నాళ్లు ప్రజాప్రతినిధులుగా ఉండాలి. కార్యకర్తలకు మీరు అండగా ఉండాలి, అందుబాటులో ఉండాలి. నాకు ఎన్ని పనులున్నా ఎక్కడికెళ్లినా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా. మొన్నటి ఎన్నికల్లో నా మిత్రులను కూడా పక్కనబెట్టా. అవసరమైతే మీతో కలిసి టీ తాగుతా, భోజనం చేస్తానని చెప్పాగానీ పార్టీని త్యాగం చేయనని నా మిత్రులకు స్పష్టంగా చెప్పాను" అని చంద్రబాబు వివరించారు.

# సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

ప్రకటించారు. స్కూల్ యూనిఫామ్ నమూనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి శ్రీధర్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ (ఆపరేషన్స్) స్టీఫెన్ రవీంద్ర, ఐజీ రమేశ్, ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### 31న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభం

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 31న ప్రారంభించనున్నారు. ఈ స్కూల్‌లో 50 శాతం సీట్లు యూనిఫామ్ సర్వీస్ ఉద్యోగుల పిల్లలకు రిజర్వ్ చేశారు. మిగిలిన 50 శాతం సాధారణ పౌరుల పిల్లలకు ఇస్తారు. సీఎం ఆదేశాల మేరకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలోని అధికారుల బృందం గత రెండు నెలలుగా ఈ పాఠశాల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసింది. అవసరమైన అనుమతులు, సిబ్బంది నియామకం, ఇతర మౌలిక సదుపాయాలు పూర్తి చేశారు.

# ఈసారి మంటలే.. మించిపోనున్న వేసవి ఉష్ణోగ్రతలు

అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవడం, తర్వాత సాధారణ స్థాయికి తగ్గడం వంటివి జరుగుతాయి. కానీ ఈసారి వరుసగా ఎక్కువ రోజులు ఎండలు మండిపోతాయని, దానితో వడగాడ్పులు వీస్తాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా వడగాడ్పులు ఏప్రిల్ నెలాఖరు నుంచి మే నెల మధ్య వరకు ఉంటాయని, కానీ ఈసారి మార్చి నెలలోనే ఈ పరిస్థితి కనిపించే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులు తెలిపారు.

### విభిన్నంగా వాతావరణం..

వేసవి సీజన్‌లో ఉష్ణోగ్రతల తీరు ఎప్పుడూ కూడా.. అంతకు ముందు వర్షాలు, శీతాకాల వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని బట్టి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గత వానాకాలంలో గోదావరి పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురిసినా.. కృష్ణా పరీవాహకంలో అంతంత మాత్రంగానే నమోదయ్యాయి. రాష్ట్రంలో సగటు కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైనా.. చాలా ప్రాంతాల్లో లోటు ఉండటం గమనార్హం. ఇక చలికాలంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తగ్గినా.. గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం ఎక్కువగా నమోదయ్యాయి. అంతేకాదు సగటున చూస్తే ఈసారి జనవరి, ఫిబ్రవరి నెలలు అత్యధిక వేడిమి నెలలుగా నిలుస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

### లానినా బలహీనపడటంతో..

పసిఫిక్ మహా సముద్ర ప్రాంతంలో ఏర్పడిన లానినా బలహీనంగా మారిందని నిపుణులు చెబుతున్నారు. దీనితో ముందస్తు వేసవిని ఆహ్వానించినట్టు అయిందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే జనవరి, ఫిబ్రవరి నెలల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదైనట్టు చెబుతున్నారు. మరోవైపు హిందూ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయని పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో లానినా పరిస్థితులు మరింత బలహీనపడతాయని, అధిక ఉష్ణోగ్రతలకు దారితీస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మార్చి నెలలో వర్షపాతం సాధారణ స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

### 125 ఏళ్ల రికార్డులు దాటేయొచ్చు!

రాష్ట్రంలో గతేడాది జగిత్యాల, నల్లగొండ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈసారి అంతకంటే అధికంగా నమోదవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 1901 నుంచి 2025 వరకు గత 125 సంవత్సరాల కాలంలో సగటు ఉష్ణోగ్రతలను పరిగణనలోకి తీసుకుంటే… 2025 వేసవిలో ఎక్కువ సగటు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు?

హైదరాబాద్: ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు– మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల




ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# అందుకే నాపై విమర్శలు.. రేవంత్‌కు కిషన్‌రెడ్డి కౌంటర్



హైదరాబాద్: పద్నాలుగు నెలల్లో ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని దుయ్యబట్టారు. శనివారం ఆయన బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, అనేక రకాల హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీల అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. గతేడాది డిసెంబర్‌లోపు ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాలు ఏవి?. ఇళ్లులేని వారందరికీ రూ.5 లక్షలు, ఇంటి స్థలం ఇస్తామన్నారు.. ఏమైంది?" అంటూ కిషన్‌రెడ్డి నిలదీశారు. "బాధ్యతలు, హామీలను విస్మరించి సీఎం గాలి మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ గెలిపించి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి నాపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలే సీఎం అసహనానికి కారణం. రేవంత్‌రెడ్డి తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నాం. నేను బెదిరింపు రాజకీయాలు చేస్తున్నానన్నది అవాస్తవం. సీఎం రేవంత్ దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు" అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.




# ఎల్ఆర్ఎస్‌కు ఐదంచెల 'చెక్‌లిస్ట్'

## 10 శాతం ప్లాట్ల ఈసీలు చెక్ చేయాల్సిందే

## లేఅవుట్ లేదా ప్లాట్ యజమాని డిక్లరేషన్ ఉంటేనే రిజిస్ట్రేషన్

## ఎల్ఆర్ఎస్ నంబర్, డబ్బు చెల్లింపు రసీదును పరిశీలించాకే తుది నిర్ణయం

## సబ్‌రిస్ట్రార్లకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదేశాలు

హైదరాబాద్: అనధికార లేఅవుట్లలో ప్లాట్ల క్రమబద్ధికరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా రిజిస్ట్రేషన్లు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్లందరికీ ఆ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ సర్క్యులర్ పంపారు. ఈ సర్క్యులర్ ప్రకారం ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఐదంచెల చెక్‌లిస్ట్‌ను పాటించాల్సి ఉంటుంది. ఈ చెక్‌లిస్ట్‌లోని అంశాలను లేఅవుట్ లేదా ప్లాట్ యజమాని ధ్రువీకరించాల్సి ఉంటుంది. ముందుగా ఆ లేఅవుట్‌లో 2020, ఆగస్టు 26 నాటికి 10 శాతం మేర ప్లాట్ల విక్ర యాలు జరిగాయని నిర్ధారించుకునేందుకు గాను ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ల(ఈసీ)ను చెక్ చేయాలి. అదే విధంగా ప్రత్యేక ఫార్మాట్‌లో ఆ 10 శాతం ప్లాట్ల వివరాలను ఇవ్వాలి. 10 శాతం ప్లాట్లు అమ్మిన అనంతరం లేఅవుట్ ప్లాన్ చెక్ చేయాలి. వీటితో పాటు ప్లాట్ లేదా లేఅవుట్ యజమానికి డిక్లరేషన్ ఇవ్వాలి. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు నంబర్‌తో పాటు ప్లాటు యజమాని ప్రభుత్వానికి చెల్లించిన మొత్తానికి రసీదును పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయాలా వద్దా అన్న దానిపై సబ్ రిజిస్ట్రార్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

### లేఅవుట్ యజమానులు ఇవ్వాల్సిన ప్రత్యేక ఫార్మాట్‌లో పొందుపర్చాల్సిన వివరాలివే..

జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబర్, లేఅవుట్ విస్తీర్ణం, లేఅవుట్‌లోని మొత్తం ప్లాట్లు, క్రయ, విక్రయ లావాదేవీలు జరిగిన 10 శాతం ప్లాట్లకు సంబంధించి ప్లాట్ల నంబర్లు, రిజిస్టర్ డాక్యుమెంట్ నంబర్లు, సంవత్సరం, ఏ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో లావాదేవీ జరిగింది అనే వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది.




## సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణలు దేశాభివృద్ధికి దోహదపడతాయి

జనసముద్రం న్యూస్,, జ్ఞానపురం, విశాఖపట్నం,ఏప్రిల్1నేడు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగం మరియు గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్, వృక్షశాస్త్ర రంగంలో శాస్త్రీయ ఆవిష్కరణలు మరియు ప్రక్రియలపై ఒక ప్రదర్శనను ఏర్పాటు చేసింది. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. మాణిక్య కుమారి మార్గదర్శకత్వంలో రెండవ సంవత్సరం వృక్షశాస్త్ర మేజర్ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. హైడ్రోపోనిక్ పంటల సాగు, మొక్కల కిరణజన్య సంయోగక్రియ ఉత్పాదకతపై కాంతి ప్రభావం, వివిధ రకాల తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు మరియు సుగంధ ద్రవ్యాలు, డిఎన్ఎ, ఆర్ఎన్ఎ మరియు కణ విభజనలపై నమూనాలు, కణజాల వర్ధనం, మొక్కల పెరుగుదల కొలత యూనిట్ ప్రదర్శనలలో ముఖ్యమైన అంశాలు. ద్వితీయ సంవత్సరం డిగ్రీ బోటనీ మేజర్ విద్యార్థులు అన్షికా ఉపాధ్యాయ్, మేఘన, మానస, డింపుల్, కీర్తన, శ్రావణి, ఫ్యాకల్టీ సిస్టర్ హేమ, డాక్టర్ ఎం.పద్మ సుందరి, డాక్టర్ ఎన్.నాగరాజు ఒక్కో ప్రదర్శన వివరాలను సందర్శకులకు వివరించారు. ప్రదర్శన అందరికీ తెరిచి ఉంచబడింది. ఎగ్జిబిషన్‌ను పలువురు విద్యార్థులు, కళాశాలలోని వివిధ విభాగాల అధ్యాపకులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణలు దేశాభివృద్ధికి దోహదపడతాయి అని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ అన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా వృక్షశాస్త్ర విద్యార్థులు మరియు అధ్యాపక బృందం సందేశాత్మక ప్రదర్శనను ఏర్పాటు చేసినందుకు ఆమె వారిని అభినందించారు.






## కీ.శే.పోలూరి మల్లికార్జునరావు జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 1, కారంపూడి.

ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీకి ఈ వారం దాతలుగా కీర్తిశేషులు పోలూరి మల్లికార్జునరావు జ్ఞాపకార్థం అన్న ప్రసాదానికి సహకరించినవారు పోలూరి వరలక్ష్మి కుమారుడు పోలూరి రాజేష్ కుమార్ ధర్మపత్ని శ్వేత మనవడు, మనవరాలు శ్రీ ఆర్యన్ వెంకట్, ఇంద్రాణి పరిణిత, విజయలక్ష్మి ఆటో ఫైనాన్స్ వారు సహకరించడం జరిగినది ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు , భవిరిశెట్టి గురవయ్య, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, సూరే ధనలక్ష్మి, ఊటుకూరి వాణి, గుండా మహేశ్వరి, బొగ్గవరపు పార్వతి, కందుకూరి దేవి, చింతా సుశీల, ఊటుకూరి వెంకాయమ్మ, గుండా కమల కుమారి,దేవరకొండ శైలజ, చింతా రేణుక, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.






## "పోసానికి".. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలింపు.

### - పవన్ కళ్యాణ్ పిల్లలు మేజర్ల గా ఉన్నప్పుడు నీచంగా మాట్లాడి నందుకు..

### "పోక్సో".. కేసు కూడా పెట్టాలని జనసేన కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 1 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా లో ఇటీవల సంచలనంగా మారిన పోసాని కృష్ణ మురళి నీ అరెస్టు చేసి ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ల విచారించి రైల్వే కోడూరు కోర్టుకు తీసుకురావడం అతనికి 14 రోజులు కోర్టు వారు రిమాండ్ విధించడం జరిగినది.. పోసాని రాజంపేట సబ్ జైలుకు తరలించడం జరిగినది.. అతనిపై పలు సెక్షన్స్ 196,353(2),111,823(5) సెక్షన్ తోపాటు పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేయాలి అంటూ జనసైనికులు చెప్పుకొచ్చారు.. వైసీపీ హయాంలో ఎఫ్డిసి చైర్మన్ హెూదాలో పోసాని ఉన్నప్పుడు టిడిపి, జనసేన నేతలను నోటితో చెప్పలేని బూతులతో అసభ్యకరంగా దూషించడం జరిగినది.. ఈ మాటలు విన్న జనసైనికులు బాధతో తట్టుకోలేక ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపోడు పంచాయితీ మాజీ సర్పంచ్ జోగినేని మనీ కేస్ పెట్టడం జరిగినది.. ఈ కేసు మీద అధికారులు స్పందించి రాయచోటి ఎస్పి భక్తవత్సలం రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు రాజంపేట సీఐ మరియు పోలీస్ బందోబస్తుతో పోసాని అరెస్ట్ చేయడం జరిగినది, రాజంపేట సబ్ జైల్ లో ఉన్నటువంటి పోసానికి హెల్త్ సహకరించకపోవడం జరుగుతుందంటూ రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకెళ్లగా హార్ట్ ప్రాబ్లం లైట్ గా చూపిస్తున్నది అంటూ మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగిందని చెప్పుకొచ్చారు..

# మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసిన రాష్ట్ర హెూమంత్రి అనితా

### పల్లె కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపిన హెూమంత్రి అనితా



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, మార్చి 01:-అనంతపురం నగర శివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డు లో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి రాష్ట్ర హెూంమంత్రి వంగల పూడి అనితా,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు.మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన హెూంమంత్రి అనితా కు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి దంపతులు పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. పల్లె నివాసంలో హెూంమంత్రి అనితాకు తేనీటి విందును ఏర్పాటు చేశారు.అక్కడికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులను,మండల కన్వీనర్లు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హెూంమంత్రి అనితా కు ప్రత్యేకంగా పరిచయం చేశారు. తొలిసారిగా నివాసానికి విచ్చేసిన హెూంమంత్రికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పసుపు,కుంకుమ, చీరను బహుకరించారు.పుట్టపర్తి నియోజకవర్గంలో నూతన పోలీస్ స్టేషన్లు,పోలీస్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెూంమంత్రి అనితా దృష్టికి తీసుకువచ్చారు.అలాగే పుట్టపర్తి సబ్ డివిజన్ లో ఎస్ఐ లకు వాహనాలు లేవని,వారికి నూతన వాహనాలు మంజూరు చేయాలని కోరారు.పుట్టపర్తి నియోజకవర్గ పోలీస్ సమస్యల పరిష్కారానికి తప్పకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి హెూంమంత్రి అనితా హామీ ఇచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నూతన పోలీస్ స్టేషన్లు మంజూరు చేస్తామని,సిబ్బంది కొరత తీరుస్తామని హెూంమంత్రి తెలిపారు.అనంతరం పల్లె కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించి వారితో గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు .ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుమారుడు వియాన్,వన్స్ అందించిన చాక్లెట్ గిఫ్ట్ లను హెూమంత్రి అనితా కు అందజేశారు.ఆ చిన్నారులను హెూమంత్రి దగ్గరికి తీసుకొని మద్దాడారు. మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి నివాసాన్ని చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

# కుటుంబంలో అతి పెద్ద ఆర్థిక సంక్షోభం.. "భర్తను కోల్పోవడం"

**పెన్షన్ రాని నిరుపేద మహిళలకు ఆర్థిక బాసటగా బత్యాల భరోసా పింఛన్లు.**

**అర్హులైన వారికి సొంత నిధులతో.. "పెన్షన్ ల పంపిణీ మరియు మూడు సెంట్లు ఇంటి పట్టాలు పంపిణీ".. చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు**

**బత్యాల భవన్లో పేదలు మరియు..." బత్యాల అనుచరుల".. మధ్య లాటరీ రూపంలో మరియు పింఛన్లకు అర్హులైన వారికి వారి లిస్టు విడుదల చేయడం.**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 1 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని బత్యాల భవనంలో పేదలు మరియు బత్యాల అనుచరుల మధ్య మండలంలోని నిరుపేదలు ఎస్సీ ఎస్టీ ఆర్థికంగా వెనుకబడిన



వితంతు మహిళలను గుర్తించి 2024 ఏప్రిల్ నుండి ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 207 మందికి, వెయ్యి రూపాయలు చొప్పున సొంత నిధులతో బత్యాల భరోసాపించును ఇవ్వడం జరుగుతున్నది వారికి అండగా నిలిచి ఈ మధ్యన ఇల్లు లేని వారికి మూడు సెంట్లు లెక్కన లాటరీ రూపంలో 110 కుటుంబాలకు ఇవ్వడం జరిగినదిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతున్నది, మరియు ఆర్థికంగా వెసులుబాటు లేనందువలన కొన్ని కార్యక్రమాలు వెనుకబడుతున్నాయి అందులో కుటుంబంలో భర్తను కోల్పోయిన వితంతువులు మరియు ఇప్పటికీ ఇండ్లు లేనివారు ఇలాంటి వారికి ప్రభుత్వం ఇచ్చే అంతవరకు బత్యాల భరోసాగా ప్రతి నెల 1000 రూపాయల ఇవ్వడం జరుగుతుందని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమానికి కోనేటి రాజు కంద్రిక నంబూరు శ్రీనివాసరాజు మరియు హేమరాజు మరి కొంతమంది పెద్దలు రాజకీయ నాయకులు పేద ప్రజలు పాల్గొనడం జరిగినది..

# అనంత పిటీసీ పెరేడ్ గ్రౌండ్ లో శిక్షణ పొందిన ఎస్ఐలు పాసింగ్ అవుట్ పెరేడ్ గౌరవ వందన కార్యక్రమానికి హాజరైన

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, మార్చి 01:-

అనంతపురం పీటీసీ లో నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న సివిల్ మరియు ఏపీఎస్పీ ఎసిటీస్ ఐ 2024 బ్యాచ్ అందించిన గౌరవ వందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర హెూంమంత్రి అనితా,డిజిపి హరీష్ కుమార్ గుప్తా,పోలీస్ శిక్షణ కేంద్రం ఐ జి మోహన్ రావు,హాజరైన ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు,దగ్గుపాటి ప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్,అనంత జిల్లా ఎస్పీ జగదీష్,సత్యసాయి జిల్లా ఎస్పీ రత్నా,ఇతర ప్రజాప్రతినిధులు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలు గౌరవ వందనం చేశారు.అనంతరం పోలీస్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం ఆవరణంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అక్కడే రక్షక్ ఫ్రీ ప్రైమరీ పాఠశాల ను ప్రారంభించారు.పోలీస్ క్యాంటీన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంమంత్రి అనిత,రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, జిల్లా ఎస్పీ జగదీష్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెస్ రాజు,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.







## బిజెపి కదిరి పట్టణ నూతన కమిటీ ప్రకటన

కదిరి,జన సముద్రం న్యూస్, మార్చి 01:-

భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ శాఖ అధ్యక్షులు పీట్ల రామక్రిష్ణ ఆధ్వర్యంలో బీజేవైమ్ రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ అధ్యక్షతన బిజెపి పట్టణ నూతన కమిటీ ప్రకటన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి కదిరి పట్టణ నూతన కమిటీలో బాధ్యతలు పొందిన కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు ఎం ఎస్ పార్థసారథి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ తలుపుల గంగాధర్,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు సామల కేశవరెడ్డి పాల్గొని నూతన కమిటీ అభ్యర్థులకు శుభాకాంక్షలు మరియు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్,ఇడగొట్టు అశోక్ కుమార్,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమీవుల్లా తదితరులు పాల్గొని నూతన కమిటీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.





## స్కూల్ అభివృద్ధికి పదివేలు ఆర్థికసహాయం చేసిన వజ్రం నాయక్

జనసముద్రంన్యూస్ మార్చి 1, విజయపురి సౌత్.

నాగార్జునసాగర్ లోని వీపీసౌత్లో గల ఏపీటిడబ్ల్యూఆర్ (స్కూల్ ) పీటీజి బాయ్స్ ఫేర్వెల్ డే కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూఢావత్ వజ్రం నాయక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ డెవలప్మెంట్ కొరకు తన వంతు సాయంగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల యాజమాన్యం శాలువా కప్పి సత్కరించారు.



## రాజగోపాల్ రెడ్డి మృతి చెందడం

## తెలుగుదేశం పార్టీకి తీరని లోటు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

లక్కీరెడ్డి పల్లి జానసముద్రం న్యూస్ మర్చి 1

రామాపురం మండలం నల్లగుట్ట పల్లి పంచాయతీ కర్ణపు వాండ్ల పల్లి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాజగోపాల్ రెడ్డి మృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు .శనివారం రాజగోపాల్ రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని భౌతికాయానికి సంతాపం వ్యక్తం చేశారు . మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు . వీటితోపాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి ,చంద్రమౌళి, భవన వెంకటరామి రెడ్డి, వెంకటరామిరెడ్డిలు, చెన్నకేశవరెడ్డి. లు సంతాపం తెలిపారు

## శుభాల వసంతం రంజాన్

**- రంజాన్ మాసపు ప్రారంభపు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**



రామాపురం జానసముద్రం న్యూస్ మర్చి 1రంజాన్ మాసం శుభాల వసంతమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రంజాన్ ఒక మహత్తర మాసమని,ఈ పేరు వినగానే మనస్సు భక్తితో, ఆనందంతో పులకరిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని, రోజా (ఉపవాస వ్రతం)ఆరాధనను దైవం ఈ మాసంలోనే నిర్ణయించినందున ఈ మాసానికి పవిత్రత, గొప్పదనం వచ్చాయన్నారు. నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాలు చేయడం మహా పుణ్య కార్యమన్నారు.ఈ మాసం వాతావరణమంతా పుణ్యకారం, దైవభీతి అనే సుగుణాలతో నిండాలని,ఈ పవిత్ర రంజాన్ మాసం మానవాళికి శాంతి సందేశం అందించాలని ,అందరి ఇంట సుఖ శాంతులు నిండాలని, రంజాన్ శోభతో రాయచోటి ప్రాంతం విరజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలుకు, ప్రత్యేక ప్రార్థనలుకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, మున్సిపాలిటీ శాఖలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి ముస్లిం సోదరులుకు రంజాన్ మాసపు ప్రారంభపు శుభాకాంక్షలు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే జరుమానాలు తప్పవు

## బిక్కవోలు సబ్ ఇన్స్పెక్టర్ వి.రవిచంద్రకుమార్..



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,మార్చి:01తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో నిబంధన ఉలగించిన,సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన కొత్త చట్టం ప్రకారం జరుమానాలు మరియు జైలుశిక్షలు కూడా పడవచ్చని చెప్పారు ఈ యాక్ట్ ప్రకారం హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే మొదటిసారి రూ1000 జరిమానా మరియు మూడు నెలలు లైసెన్స్ రద్దు, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ లేకుండా వాహనం నడిపితే 1000 రూపాయలు ఫైన్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మరియు లైసెన్స్ లేకుండా వాహనములు అనధికారికంగా ఉపయోగించడానికి అనుమతి ఇచ్చిన రూ5000 జరిమానా మూడు నెలలు జైలు శిక్ష, తక్కువవయసుగల వారు వాహనములు నడిపితే సంరక్షకులు, యజమాని తప్పు చేసినవారిగా గుర్తించబడతారు, రూ25000 జరిమాన మూడు సంవత్సరాలు జైలు శిక్ష, ఒక సంవత్సరం వరకు వాహన రిజిస్ట్రేషన్ రద్దు మరియు 25 సంవత్సరాల వరకు లైసెన్స్ పొందేందుకు అనార్హులు, ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారికి మొదటి నేరముగా రూ1500 జరిమానా రెండవసారి నేరం కింద పదివేలరూపాయలు జరిమానా, ఇన్సూరెన్స్ అయిన వాహనాల నడిపిన వారికి రూ2000 జరిమానా మూడు నెలలు జైలు శిక్ష ఒక్కొక్కసారి రెండు వర్తిస్తాయి, పునరావతం చేస్తే రూ4000 జరిమానా, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయత్నిస్తే వెయ్యి రూపాయలు జరిమానా లేదా మూడు నెలలు లైసెన్స్ రద్దు, అతివేగంగా వాహనం నడిపే వారికి వెయ్యి నుండి రూ2000 వరకు జరిమానా, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకుండా వాహనం నడిపిన వారికి మొదటిసారి 300 పునరావతం చేస్తే 750 జరుమాన, ప్రయాణికులను ఎక్కువ మంది ఎక్కించుకుని వాహనాలు నడిపితే వాహనంలో ఉన్న మనిషికి రెండు వందల చొప్పున జరిమానా, శబ్ద కాలుష్యం చేస్తూ వాహనం నడిపిన వారికి రూ1500 నుండి రూ3000 రూపాయల వరకు జరిమానా, అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తే రూ750 నుండి రూ1000 రూపాయల వరకు జరిమాను మద్యం సేవించు వాహనాలు నడిపితే పదివేల జరుమాన లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు, పునరావతం చేస్తే రూ15,000 జరిమానా లేదా రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా రెండు శిక్షలు, నిర్లక్ష్య పద్ధతిలో వాహనం నడపడం మానవ జీవితానికి ప్రమాదం కలగజేసిన వారికి వెయ్యి రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండును విధిస్తారని పైన చెప్పిన ఆంక్షలు అని పాటిస్తూ ట్రాఫిక్ ఆటంకం కలగకుండా సహకరిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ పోలీస్ వారికి సహకరించాలని ఎస్సై రవిచంద్ర కుమార్ ప్రజలను కోరారు...




## మాచర్ల లో మెగా మెడికల్ క్యాంపు

జనసముద్రంన్యూస్, మార్చి 1, మాచర్ల.బిగ్ టీవీ, మనీ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, రెడ్ క్రాస్ సొసైటీ, వై అనిత వెంకట్రామయ్య ఆధ్వర్యంలో కృష్ణవేణి కాలేజీ మాచర్ల నందు మెగా మెడికల్ క్యాంపు కలదు. ఈ క్యాంపు లో వైద్యం అందించు వైద్యులు డాక్టర్ కేపీ. చారి, డాక్టర్ యు. ఆశాలత, డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ తురక దినేష్ రావు, డాక్టర్ గోనుగుంట శ్రీకాంత్, డాక్టర్ వల్లపు రమాదేవి, డాక్టర్ బి. లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ టి. లావణ్య వచ్చేదరు. 2.3.2025 న ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు మెడికల్ క్యాంపు నిర్వహించబడును. కావున మాచర్ల మరియు పరిసర గ్రామ ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోగలరు.

# గంగమ్మ కరుణించమ్మ కాపాడమ్మా

**జాతారో జాతర గంగమ్మ జాతర తిన్నాల్ తిన్నాల్ అంటూ గంగమ్మ తిన్నాల వైపు తరలిన లక్షల మంది భక్తులు**

**దారులన్నీ గంగజాతర వైపే..**

**గంగమ్మ తల్లి కరుణించి కాపాడవమ్మ అంటూ అమ్మవారిని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు..**

**సంతానాన్ని ప్రసాధించవమ్మ అంటూ వరపడిన మహిళలు ..**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్లు**

**భక్తుల దాహార్తిని తీర్చిన జర్నలిస్టులు,మానవతా ..**

**భక్తులను ఆకట్టుకున్న చెక్కభజన, కోలాటం ..**

**గంగమ్మ దేవత ఊరేగింపు లో ఆకట్టుకున్న తెలంగాణ డబ్బుసౌండ్ ..**

**ఆకర్షణగా నిలిచిన బాణాసంచా ..**

**జబ్బర్దస్ , ఆర్కెస్ట్రా తో ఉర్రుతలూగిన యువత.. ..**

**భక్తుల కోలాహలం నడుమున ఊరేగింపుగా జాతరకు చేరిన చాగలగుట్టపల్లె గంగమ్మ దేవత. ..**



లక్కిరెడ్డిపల్లి జానసముద్రం మర్చి 1

ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ తల్లి జాతరకు, లక్షలాదిమంది భక్తులు తరలి రావడంతో అశేష భక్త జన సందోహంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. శనివారం ప్రారంభమైన జాతర కు దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా జాతరో .. జాతర అన్నట్టుగానే అనిపించింది. ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ కదిలారు. ఊరూరా బోణాలుతో మొక్కులు చెల్లింపు ...కస్తూరి రాజు గారి పల్లె గ్రామం చాగల గుట్టపల్లె అమ్మవారు నీ అర్ధరాత్రి సమయంలో ఆరుబయట ఉంచారు. సాంప్రదాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి జంతుబలులను సమర్పించారు. జాగారంకు తరలిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించారు. పళ్ళు రఘునాథరెడ్డి మేనల్లుడు వాసు బోర్వెల్స్ నాని జాగారంలో ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడంతో జాగారంకు వచ్చిన భక్తులు సందడి చేశాలా ఉత్సాహంగా చిందులు వేశారు. భక్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరిన అమ్మవారు అప్పలరాజు గారి పల్లె ,మర్లవాండ్ల పల్లె, మర్రిచెట్టు , చౌటుపల్లె గ్రామాల మీదుగా అత్యంత అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు సాగింది. ఈడిపల్లె గౌడ్లు కళ్ళు సాంగ్యంతో అమ్మవారిని ఆలయంలోకి తీసుకెళ్ళుతూ సంతానం కోసం వరపడిన





మహిళలు మీదుగా అమ్మవారిని ఆలయంలోకి చేర్చారు. వరపడిన మహిళలకు సిద్దుల పూజ అనంతరం సిద్దుల ప్రసాదమును అందజేసి భక్తులకు అమ్మవారి సర్వదర్శనాన్ని కల్పించారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ, రాముడు యువసేన ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు నీళ్ల బాటలో పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. చాందిని , కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సంవత్సరం రూ. 300 దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. కానాల గంగిరెడ్డి జాతరలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పలువురు గంగిరెడ్డిని అభినందించారు. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాత గంగిరెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , మదన్మోహన్, పూజారి చెల్లు గంగరాజు లు అభినందించారు. జాతరలో ఎన్నడు లేనంత విధంగా మిఠాయి అంగల్లు ,శీతల పానీయాలు దుకాణాలు తో పాటు చెరుకుల బండ్లు ఎక్కువగా కనిపించాయి. తెలంగాణ డప్పు వాయిద్యం తో అమ్మవారి ఊరేగింపులో ఆకర్షణగా నిలిచింది. బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో ఎన్నడూ లేని విధంగా సాగింది. డి.ఎస్.పి కృష్ణమోహన్ ,లక్కిరెడ్డిపల్లె సిఐ కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎస్సై రవీంద్రబాబులు ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. ఎండలుగా తీవ్రత అధికంగా ఉండడంతో పాటు, వర్షాభావం ఏర్పడడంతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు 25 ట్యాంకర్లన్న ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. 32 సీసీ కెమెరాలు నిఘాలో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.





## మాచర్ల బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మోటివేషన్ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 1, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో శనివారం పదవతరగతి విద్యార్థినీలకు ఎగ్జామ్స్ ఎలా రాయాలో, ప్రిపేర్ కావాలో, చదివింది ఎలా గుర్తు పెట్టుకోవాలి, ఎగ్జామ్స్ అంటే భయం పోవాలంటే ఏంచేయాలి అనే వాటిపై మోటివేటర్ ఎంబీఎస్ కోటేశ్వరరావు రోటరీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం ఉషారాణి సమక్షంలో చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు తెలుగు, సోషల్, మ్యాథ్స్ తదితర సబ్జెక్టులు గురించి చర్చించి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి చెన్నకేశవరావు, బచ్చు రాజ్ కుమార్, బొట్ల శ్రీనివాసరావు, బి.హనుమంతరావు మరియు పలువురు మాచర్ల వాసవీ క్లబ్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే టాలెంట్

## టెస్ట్ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్

దామరచర్ల మండలం.మార్చి 1.(జనసముద్రం న్యూస్):

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే జిల్లాస్థాయి పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పరీక్షలను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగ పరుచుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్ అన్నారు,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో జిల్లా స్థాయిలో జరిగే పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఆవిష్కరించారు,అనంతరం మాట్లాడుతూ మార్చి రెండవ తారీఖున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్షను నిర్వహిస్తున్నామని విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెన్ను తట్టి వెలికి తీసి విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ అగ్ర భాగాన నిలబడాలని త్వరలో రానున్న వార్షిక పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా పబ్లిక్ పరీక్షలకు ముందుగా విద్యార్థులను సిద్ధం చేసేందుకే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నామని ఇట్టి టాలెంట్ టెస్టులను అన్ని మండల కేంద్రాలలో నిర్వహిస్తామని అన్నారు,విద్యార్థులు తల్లిదండ్రులు ఏ విధమైన సందేహాలు ఉన్నా 9948494730 ఇట్టి ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో భార్గవ్,సురేష్,మణికంఠ,కార్తీక్,మౌనిక,అశ్విని,అఖిల,పూజ తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## నిర్వహించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, జానసముద్రం న్యూస్ మార్చి 1:-

లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా శనివారం రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ... ఈ వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ఉండాలని గంగమ్మ తల్లిని మొక్కుకోవడం జరిగిందన్నారు.అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.



## కోణాల సత్తిరాజు 75వ జన్మదిన వేడుకలు

జనసముద్రంన్యూస్: బిక్కవోలు,మార్చి:01

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పందలపాక నందు పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ కోణాల సత్తిరాజు 75 వ జన్మదిన మహోత్సవాన్ని విద్యార్థుల మధ్యలో ఘనంగా నిర్వహించారు విశ్రాంత ఉపాధ్యాయులైనప్పటికీ పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు అవిశ్రాంత ఉపాధ్యాయునిగా శ్రేయోభిలాషిగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శప్రాయులైన కోణాల సత్తిరాజు మాస్టారు కి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో 75వ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాస్టారు సేవలు వెలకట్టలేని మని పాఠశాలకు అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణ అత్యుత్తమ విద్యను అందించాలని కోరికతో అనునిత్యం పాఠశాలకు వస్తూ పాఠశాల బాగోగులను చూసే మాస్టారు ఎక్కడ ఉండడం పందలపాక ఉన్నత పాఠశాల చేసుకున్న అదృష్టమని ఇలాంటి మాస్టారు నూటికోటి కోటికో ఒక్కరని కొనియాడారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి విరెడ్డి జయకృష్ణారెడ్డి పిడి ద్వారంపూడి యువ రాజారెడ్డి శ్రీనివాసుల రెడ్డి అంజనీ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కమిటీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఇది పేదల ప్రభుత్వం

### పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సూపర్ సిక్స్ పథకాలను హామీలను నెరవేర్చే ప్రభుత్వం


### సూపర్ సిక్స్ పథకాల బడ్జెట్ను అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ ఫస్ట్ జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు చిగురుపాటి ధనుంజయ నాయుడు శనివారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పేదల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం కోటమి ప్రభుత్వం అని ఆయన అన్నారు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడ మారుమూల ప్రాంతాల్లో కూడా రోడ్ల అపరిశుభ్రత లేకుండా మారుమూల ప్రాంతాలలో కూడా సిసి రోడ్లు లింక్ రోడ్లు ఏర్పాటు చేసి ప్రతి పేదవాడికి పథకం అందేలా సూపర్ శిక్ష పథకాలను అమలుపరుస్తుందని ఆయన సూచించారు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం సీఎం సహాయ నిధి రైతు భరోసా ఇంటింటికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ తదితర అభివృద్ధి పథకాలు అన్నా క్యాంటీన్ ద్వారా ఎంతో మంది ఆకలి తీర్చున్న ఓటమి ప్రభుత్వం అని కొనియాడారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు చేయడం రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముఖారూపానందరెడ్డి ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వారు ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు అలాగే ఐదు మండలాల్లోని నాయకులు కార్యకర్తలు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి పరిష్కారం మార్గాలు చూపుతున్నారన్నారు అదేవిధంగా రూపానంద్ రెడ్డి సతీమణి వరలక్ష్మి ఎక్కడ ఎటువంటి కార్యక్రమాలు జరిగిన వారి ఆహ్వానం మేరకు కార్యక్రమాలకు హాజరై ప్రజా సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ సమస్యలు తెలిపి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని నిధులు కూడా మంజూరు చేయాలని పలుమార్లు వారితో సీఎం క్యాంప్ ఆఫీసులో చర్చించడం ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల ఆదరణ పొందుతున్నారని ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగురుపాటి ధనుంజయ నాయుడు అభిప్రాయం చేశారు

## లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ తల్లి జాతర కు వచ్చిన భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి.



లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ మర్చి 1

లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ తల్లి ప్రజలందరినీ చల్లంగా చూడాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. కోరిన కోర్కెలు నెరవేర్చుతూ భక్తుల కొంగు బంగారంగా అనంతపురం గంగమ్మ తల్లి ఆలయం విరాజిల్లు తోందన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ఆలయాన్ని రాయలసీమ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా తమ వంతు కృషి చేసామన్నారు. జాతర సందర్భంగా ప్రతి భక్తుడికి అమ్మవారి దర్శనం సులభంగా లభించేలా చూడాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు,ప్రజలు సుభిక్షంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు జాతర శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



## గంగ జాతరలో వైభవంగా బండలాగు పోటీలు ముఖ్య అతిథి గా మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ మర్చి 1

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గంగమ్మ జాతరలో ఏర్పాటుచేసిన బండలాగ పోటీలను శనివారం రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ జాతరలో బండలాగ పోటీలు ప్రాచీన సాంప్రదాయమని ఈ సాంప్రదాయాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు .ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఎద్దుల తో బండలాగు పోటీలను ఉత్సాహంగా ప్రారంభించారు .మొదటి బహుమతి రూ.1 లక్ష రెండో బహుమతి రూ.80000 మూడో బహుమతి రూ. 60000 నాలుగో బహుమతి రూ. 40,000 గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నారు .ఈ బండలాగు పోటీలకు వందలాది మంది ప్రజలు తిలకించేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




## 48వ అంతర్జాతీయ గుడారాల పండుగకు తరలిరండి

దొనకొండ మార్చి 01 జన సముద్రం : మండల కేంద్రంలోని హొసన్న మందిరం ఆధ్వర్యంలో మార్చి 06 నుండి 09వ తేదీ వరకు జరగబోయే గుడారాల పండుగ గుంటూరు జిల్లాలోని హొసన్న దయాక్షేత్రం లేమల్లె లో జరుగు లాగున మందిరము పెద్దలు నిశ్చయించినారు. కావున అందరూ ఆయా ప్రాంతాల నుండి విశ్వాసులు విరివిగా పాల్గొనాలని పాస్టర్ బాలరాజు కోరారు.




## విద్యార్థినులకు ఐటిసి సంస్థ హైజిన్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు

జనసముద్రంన్యూస్: బిక్కవోలు,మార్చి:01 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐటీసీ సంస్థ బాలికలకు ఆరోగ్యం కొరకు హైజిన్ ఎడ్యుకేషన్ పై అవగాహన సదస్సును పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టీ జయ కృష్ణారెడ్డి అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయునిలు విజయలక్ష్మి సుగుణ లీల ఆధ్వర్యంలో జరిగింది ఈ అవగాహన సదస్సుకుఐటీసీ సంస్థ ప్రతినిధులు హైజిన్ ఎడ్యుకేటర్స్ బాల శ్రీలక్ష్మి , రమ్యశ్రీ లు పాఠశాల 8 9 10 తరగతిలో విద్యార్థినులకు ఆరోగ్యము బాలికలు ఎదుర్కొనే సమస్యలు మరియు తీసుకోవలసిన ఆహార పదార్థాలు పాటించవలసిన నియమాల గురించి సవ్యవరముగా తెలియజేశారు ఈ సందర్భముగా ఉపాధ్యాయుని విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు ఇలాంటి అవగాహన సదస్సులలో అనుభవజ్ఞులు సూచించే ఆరోగ్య చిట్కాలను పాటించడం వల్ల మనం ఎదుర్కొనే అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన వచ్చిందని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి

### - మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు

చొప్పదండి(జనసముద్రం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని పన్ను బకాయిదారులు పన్నులు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు శనివారం రోజున పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం ఈనెల 31తో ముగుస్తున్నందున ప్రతీ ఒక్కరూ బకాయిగా ఉన్న ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు, అడ్వర్టైజ్మెంట్ ఫీజు తదితర చెల్లించాలన్నారు. లేని యెడల చట్ట ప్రకారం తగిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.



## పొగరూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తున్న మండల కన్వీనర్ ముసలి రెడ్డి

జనసముద్రం న్యూస్ మార్చి 1 ( పామిడిరూరల్ )

పొగరూరు గ్రామంలో శనివారం రోజున ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసల్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలో వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకుంటామని పింఛన్దారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## నేడే శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం



జనసముద్రం న్యూస్, మార్చి 1, వెల్దుర్తి మండలం.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని పట్లవీడు గ్రామంలో 2.3.2025 అనగా ఈరోజు (ఆదివారం) ఉదయం 11: 20 నిమిషాలకు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం కలదు .కావున భక్తులందరూ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసి, స్వామివారి తీర్థ ప్రసాదము స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ పట్టాభి రామస్వామి వారి దేవస్థాన కమిటీ ఆహ్వానిస్తుంది. ఈ కార్యక్రమానికి కొత్తపాలెం బ్రహ్మశ్రీ పోతులూరి వీరభద్రాచార్య స్వామి సిద్ధాంతిగా రానున్నారు.



## ఏలూరు మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్

జలసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 1

ఏలూరు ,ఏలూరు జిల్లా వార్ల సంయుక్త ఆదేశాల మేరకు చింతలపూడి స్టేషన్ పరిధిలో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో దాడులు నిర్వహించి 500 లీటర్ల బెల్లపు ఊట ద్వంసం చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనదని ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప సా .డ్ .బ రావు తెలియజేశారు అసిస్టెంట్ కమషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు వారి ఆదేశాలు మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు వారు చెప్పు . అజయ్ కుమార్ సింగ్ గారు చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నవోదయం 2.0 – నాటు సారాయి నిర్మూలన మరియు సారాయి రహిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా నాటు సారాయి నిర్మూలనకై గ్రామ యువతకు మహిళలకు మరియు గ్రామ పెద్దలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది ఈ లో కార్యక్రమం ఇన్స్పెక్టర్ పి.భోగేశ్వరావు సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు

## బాలికలకు విద్య ,ఉన్నతి , సామాజిక భద్రత అవసరం సిడిపిఓ నిర్మలా జ్యోతి



జనసముద్రంన్యూస్ మార్చి 01అన్నమయ్య జిల్లా: చిట్వేలి మండలం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం వారం రోజుల పాటు జరుగుతుందని నేడు కార్యక్రమాన్ని ర్యాలీతో ప్రారంభించామని ఆడపిల్లలుకు సమాజంలో గౌరవం పె పెరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బాలికలకు ప్రత్యేక విద్యా సదుపాయాలు కల్పించి వారు ఉన్నతికి పాటుపడే విధంగా చర్యలు చేపట్టాలని బాలికల నైపుణ్య అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని గణితం ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాలలో బాలికల ప్రవేశాలను పెంచే విధంగా ప్రభుత్వం ఆ దశగా చర్యలు చేపడుతుందని సిడిపివో తెలియజేశారు శ్రీ పురుష లింగ వివక్ష తేడా లేకుండా బాలికలలో విద్యా అవకాశాలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలి నేడు చిట్వేలే మండలంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా భారీగా ర్యాలీ నిర్వహించి ఆడపిల్లలు సమాజంలో మంచిగా బ్రతికే స్వేచ్ఛ ఉండాలి ఆడబిడ్డలను సంరక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం ఆడబిడ్డలే జగతికి మూలం అంటూ ప్రజలలో అవగాహన కల్పించారు సింగనమాల వీధిలో అప్పుడే పుట్టిన బిడ్డకు డ్రెస్ స్వీటు అందించి వేడుక నిర్వహించారు ఆడబిడ్డల పేరుతో మొక్కలు నాటడం ఆడబిడ్డపై శ్రద్ధ ప్రేమను తెలియజేస్తూ తల్లికి అవగాహన కల్పించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు వసుంధరమ్మ సురేఖ వాణి అంగన్వాడీ వర్కర్స్ సుజాత సుధామణి ఉన్నత పాఠశాల బాలికలు పాల్గొన్నారు



## ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది

జనసముద్రం మార్చి 01: డిండి :–నల్లగొండ జిల్లా డిండి మండలం తవకలాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి పదవి విరమణ సందర్భంగా సన్మాన మహోత్సవ సభను శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దివ్యశ్రీ అధ్యక్షతన జరిగిన సన్మానసభకు ముఖ్య అతిథిలుగా పాల్గొన్న దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దొంతినేని యాదగిరిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని,సమాజంలో గురువులకు గౌరవప్రదమైన స్థానం ఉన్నదని ఆయన అన్నారు. కృష్ణమూర్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. ఎంఈఓ గోప్యా నాయక్ మాట్లాడుతూ కృష్ణమూర్తి ప్రధానోపాధ్యాయులుగా కాంప్లెక్స్ పరిధిలో ఉత్తమ సేవలు అందించారని,ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశించారు. పెన్షనర్స్ దేవరకొండ సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ మాట్లాడుతూ కృష్ణమూర్తి తన శేష జీవితాన్ని ప్రజాసేవలో గడపాలని,దేవరకొండ పెన్షనర్స్ సంఘానికి అనుబంధంగా ఉన్న సేవా సదనానికి అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. రిటైర్డ్ కాబడుతున్న వారికి ప్రభుత్వము వారికి రావలసిన ఆర్థిక సదుపాయాలను సకాలంలో అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, మంజులతారెడ్డి,రేబాక,వివిధ సంఘాల ప్రతినిధులు గొడుగు శ్రీనివాస్,శ్రీను నాయక్, శ్రీనయ్య, వెంకటరెడ్డి,శేఖర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,దాస శ్రీను శేఖర్ లు పెన్షన్ సంఘ సభ్యులు అంకం చంద్రమౌళి, బుచ్చయ్య,ఇదయ్య,పెద్దన్న, ఐజాక్, బాలరాజు,గిరి యాదయ్య ,గ్రామస్తులు,కృష్ణమూర్తి బంధుమిత్రులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు, మండల పరిధిలో ఉపాధ్యాయులు ,పెద్ద సంఖ్యలో హాజరై కృష్ణమూర్తి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. తన ఆహ్వాని మేరకు తన సన్మాన సభకు వచ్చి తనకు సన్మానం చేసిన వాళ్లందరికీ సన్మాన గ్రహీత కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొమ్మరాజు సత్యనారాయణ ఈ పేరు తెలియని వారే లేరు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి 1 కొమ్మరాజు సత్యనారాయణ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వీరి కుటుంబం అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన నాటి నుండి తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తూ పార్టీకి విశ్వాసంగా ఉన్న కుటుంబం గత 15 సంవత్సరాల నుండి నిత్యము ప్రజల్లో ఉంటూ , ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఇంట్లో జరిగే శుభ, ఆశుభ కార్యక్రమాలకు హాజరవుతూ, ఏ కార్యకర్త అయినా ఫోన్ చేసిన వెంటనే, పోలీస్ స్టేషన్ కానీ, రెవెన్యూ ఆఫీసులకు గాని, ఎండిఓ ఆఫీసులకు వెళ్లి కార్యకర్తల సమస్యల పైన అండగా ఉంటారు అంతేకాదు చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో బాగా తెలిసిన వ్యక్తి కొమ్మరాజు పార్టీకి కమిటీ మెంట్ గా పనిచేసే గ్రామాలలో ఏ కార్యక్రమలు జరిగిన హాజరయ్యే వ్యక్తి నియోజకవర్గంలోనూ, జిల్లాల్లోనూ, రాష్ట్రంలోనూ జరిగే పార్టీ కార్యక్రమాలకు తనతో పాటు తన కారులో నలుగురును తీసుకువెళ్ళేవ్యక్తి చింతలపూడి మండలంలో బీసీ సామాజిక వర్గంలో మంచిపట్టున్న వ్యక్తి చింతలపూడి నియోజవర్గంలో ప్రతిపక్షాల నాయకుల బలము బలహీనత తెలిసిన వ్యక్తి సమయస్ఫూర్తి, రాజకీయ విశ్లేషణ కలిగిన వ్యక్తి ఇటువంటీ వ్యక్తికి గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని, నియోజకవర్గంలో గాని, సముచిత స్థానాన్ని కలిగిస్తే తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి విజయపథంలో నడిపించడానికి ఎంతగానో దోహదపడతాయి నాలుగు మండలాల్లో ఉన్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రతినిధులకు మంచి పరిచయం ఉన్న వ్యక్తి స్వర్గీయ డాక్టర్ కర్ర రాజారావు, హయాంలో మీడియా ప్రతినిధులు గౌరవించి వారి సహాయంతో కర్రా రాజారావు టిక్కెట్టు రావడంలో ప్రథమ భూమిక పోషించినారు. గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కెట్ యార్డు చైర్మన్ విషయంలో రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాలలొ మార్కెట్ యార్డులు ఏర్పడినప్పటినుండి బీసీలకు చైర్మన్ పదవులు ఇవ్వలేదో ఆ నియోజకవర్గాల్లో బీసీలకు కేటాయించినట్లయితే (34 రిజర్వేషన్ ప్రకారం) బీసీ సామాజిక వర్గాలకు మంచి మెసేజ్ వెళ్లడమే కాకుండా రాబోయే స్థానిక సంస్థలలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుంది.



## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం

జనసంద్రం న్యూస్ మార్చి - 01 పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆదేశాలనుసారం ఈరోజు ఉప్పరగూడెం ఇంచార్జ్ ఓరుగంటి సతీష్ ఉప్పరగూడెం రావడం జరిగింది ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది ఇంచార్జ్ సతీష్ గారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలు లేకుండా అందరు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు ఈ సమావేశంలో మండల అధ్యక్షులు బానోత్ సీతా రాములు గ్రామ పార్టీ అధ్యక్షులు దుంపల ఉప్పలయ్య, మండల సీనియర్ నాయకులు శ్యామ్, గ్రామ యువజన అధ్యక్షులు ముస్కు శోభన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరామ్ సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమా ఉప్పలయ్య, ముస్కు శశిరెడ్డి, దుంపల అశోక్,ముసుకు అశోక్, అని శెట్టి రమేష్, వేముల యాకన్నా, మల్లయ్య,పెద్ది ఉప్పలయ్య, పాశం శ్రీను, నారాయణ, దుంపల బాలరాములు రామానుజం, వేముల బిక్షం ,సాయి తదితరులు పాల్గొన్నారు



## కొడంగల్ లో ఎంఐఎం 67వ ఆవిర్భావ దినోత్సవం.

కొడంగల్ మండల్ మార్చి 01 జన సముద్రం న్యూస్.

ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవంను పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ బీ. గుల్షన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎంఐఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గుల్షన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంఐఎం పని చేస్తుందని తెలిపారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుస్సేన్, షేక్ రోమన్, సయ్యద్ ముస్తఫా, షేక్ అజర్, ఎండీ.ఆబీద్, సుల్తాన్ సైఫాన్, నిసార్ బేగ్, ఎండీ.షానావాజ్ హుస్సేన్, షేక్ అహ్మద్, ఎండీ.అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా గర్భిణీ స్త్రీలకు ఒక అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

జన సముద్రం న్యూస్ మార్చి 3 హుజూర్నగర్ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో జంగాలగూడెం బేడ జంగాల వడ్డెర కులస్తుల మరియు ఇతర కులాలు దారిద్ర రేఖకు దిగువన ఉన్న సుమారు 500 కుటుంబాలు గ్రామానికి ఒక కిలోమీటర్ దూరంలో నివసిస్తున్నారు అదనంగా తెలంగాణ ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న అంగన్వాడి కేంద్రాలను నూతనంగా అదనంగా ఒకటి గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేయుట గురించి విన్నపము మేము అనగా గోపాలపురం గ్రామం చెందిన అనగా బేడ జంగాల మరియు వడ్డెర కులస్తుల గోపాలపురం గ్రామానికి ఒక కిలోమీటర్ దూరంలో నివసిస్తున్నాము గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అందుబాటులో ఉండాలని కావున ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే నూతన అంగన్వాడి కేంద్రంలో మా గోపాలపురం గ్రామంలోని మా కాలనీలో నూతనంగా ఒక అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేసి దారిద్ర రేఖకు దిగువన ఉన్న గర్భిణీ స్త్రీలను పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సున్నా వివక్ష దినోత్సవం

జనసముద్రం రామకృష్ణపూర్ వివక్ష మనిషిని బ్రతికున్న శవంగా మారుస్తుందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజలింగు మోతే అన్నారు. శనివారం సున్నా వివక్ష దినోత్సవం సందర్భంగా ఆర్కే వన్ సుభాష్ నగర్ లో ఏర్పాటు కార్యక్రమంలో ఆయన మాట్లాడాతూ సమాజంలో అనాదిగా రకరకాల వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. మనుషులందరూ జన్మతః సమానమే అయినప్పటికీ కుల, మత,ప్రాంత,లింగ భేదాలతో సరైన గుర్తింపు లేకుండా వివక్షకు గురవుతున్నారని అన్నారు.అట్టడుగు కులాలు,ఎల్ జి బి టి కమ్యూనిటీ,స్త్రీలతో సహా అట్టడుగు వర్గాలు తమ జీవితంలోని వివిధ అంశాలలో వివక్షతను, పక్షపాతాన్ని ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి కులం,మతం, జాతి,లింగ,లైంగిక ధోరణి,సామాజిక హోదాలలో వివక్ష ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడినా వందల యేళ్లా నుంచి దళితులు,బహుజనులు అంటరాని మంటల్లో కాలుతూ ఊరి పొలిమేరలోనే జీవనం సాగిస్తున్నారని అన్నారు.దళితులు, గిరిజనుల పట్ల వారి ఆచార వ్యవహారాలు,కట్టు,బో ట్టు తిండి,చదువు,ఉద్యోగాల్లో వివక్ష అనేక రూపాల్లో వ్యక్తం అవుతూనే ఉందన్నారు.అలాగే ఈ రోజుకి ఆడపిల్ల అంటే నష్టం అనే భావన కొనసాగుతున్నదని, గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే గర్భ విచ్ఛిన్నం చేయిస్తున్న సంఘటనలు నేటికీ మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు విద్య,వైద్యం,ఆహారం, ఆస్తి వంటి విషయాలలో తీవ్రమైన వివక్షకు గురవుతున్నారని అన్నారు.శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిన మానవ విలువలను కోల్పోతున్న పరిస్థితిని నేడు చూస్తున్నామని అన్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి అని,దానిని గుమ్మం నుంచి వెళ్లగొడితే,అది కిటికీలో నుంచి మళ్లీ ప్రవేశిస్తుంది కాబట్టి,ఈ వివక్షను తొలగించడానికి ప్రభుత్వాలుప్రయత్నించడంతోపాటు ప్రజల ఆలోచన విధానంలోనూ మార్పు తీసుకురావాలని అన్నారు.పౌరుల నేపథ్యంతో సంబంధం లేకుండా వారికి సమానంగా,సమాన అవకాశాలు పొందేలా చూడటం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు.ప్రతి ఒక్కరికీ విద్యా,వైద్యం,ఉపాధి అవకాశాలను సమానంగా అందించడం ద్వారా వివక్ష లేని సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు నిమ్మల శంకర్,కల్లూరి క్రాంతి, కుక్క ముడి శ్రీకాంత్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి, నియోజకవర్గం, మరియు మండల మరియు టౌన్ కమిటీలు ఏర్పాటు

కొడంగల్ మండల్ మార్చి 01 జన సముద్రం న్యూస్.

కొడంగల్ పట్టణంలోని ఉర్దూ ఘర్ ఫంక్షన్ హల్ లో శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ గారి ఆధ్వర్యంలో ఉర్దూ ఘర్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించి, నియోజిక వర్గం మరియు మండలం మరియు టౌన్ కమిటీలను ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్,తో పాటు కొడంగల్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు డాక్టర్ నవాజ్ గారు మహమ్మద్ పాయుమ్ గారు హాజరయ్యారు.కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు:ఎఫ్ఎస్ సలాం, కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్ గా,మహమ్మద్ సిరాజ్,కొడంగల్ నియోజకవర్గ కో కన్వీనర్లుగా మొహమ్మద్ రఫిక్,మొహమ్మద్ నజీర్, కొడంగల్ టౌన్ కన్వీనర్, -అబ్దుల్ రావుఫ్ కో కన్వీనర్, కొడంగల్ టౌన్,అలాగే మొహమ్మద్ హకీమ్ కొడంగల్ మండలకన్వీనర్,మహిమూద్,మండల కో కన్వీనర్ అలాగే దౌల్తాబాద్ మండలం నుండి అయాబ్ ను మండల కన్వీనర్,గా ఎన్నుకోవడం జరిగింది. అలాగే కో కన్వీనర్ గా డాక్టర్ రఫీ,ని ఎన్నుకున్నారు. కోస్గి మండల కన్వీనర్ గా మహమ్మద్ సిరాజ్,అలాగే కో కన్వీనర్లుగా మొహమ్మద్ హాజర్, రఫిక్ ఖాన్ మొహమ్మద్ యూసుఫ్,ఎన్నుకోవడం జరిగింది. తక్షణ డిమాండ్లు:1. స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ నుంచి కార్పొరేషన్ వరకు) అన్ని స్థాయిల పదవుల్లో ముస్లింలకు 12% రిజర్వేషన్ కల్పించాలి.2. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో ముస్లింల అభివృద్ధికి 12% నిధులు కేటాయించాలి.3. కేంద్ర, రాష్ట్ర చట్టసభల్లో ముస్లింల జనాభా శాతం మేరకు రిజర్వ్ సీట్లు ఏర్పాటు చేయాలి.4. ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలకు వారి జనాభా శాతం మేరకు రిజర్వేషన్లు కల్పించాలి."మన హక్కుల కోసం మనం స్వయంగా పోరాడకపోతే, ఎవరూ వచ్చి ఇచ్చే పరిస్థితి లేదు. అందరం ఐక్యంగా ముందుకు సాగుదాం!"



## మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి నివాళి

### అమరుల త్యాగ ఫలితమే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం

### మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శి అర్ అంజి మాదిగ

కొడంగల్ మండల్ మార్చి 01 జన సముద్రం న్యూస్. మార్చ్ 1న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అమరులైన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా సందర్భంగా కోడంగల్ మండల కేంద్రంలోని డా. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శి కోడంగల్ నీయోజకవర్గ అర్ అంజి మదిగ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్య దర్శి అర్ అంజి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో మాదిగ మరియు 57ఉపకులాలకు విద్యార్థులకు విద్య,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ,సంక్షేమ పథకాలలో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు రావాలని 1994 నుంచి గత 30సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమంలో మొదటి సారి 1999లో ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగలకు దాదాపు 22000 ఉద్యోగాలు రావడానికి అమరవీరుల అత్యగం ముఖ్య పాత్ర పోషించి తమ ప్రాణాలు పణంగా పెట్టిన వాళ్ళ కృషి వెలకట్టలేనిదనీ ఆయన అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే వర్గీకరణ కోసం మాదిగలు గాంధీ భవన్ ఎదుట బలిదానం చేసుకొన్నారు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఏతూ బద్ధంగా జరిగితేనే మాదిగ అమరులకు ఘన నివాళి అన్నారు... తెలంగాణ కాంగ్రెస్ ఆవిదంగా వుందుకు పోవాలని డిమ్యాండ్ చేశారు....గత సంవత్సరం ఆగస్ట్ 1న దేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ పై సానుకూల తీర్పు రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై కమిషన్ నియమించి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన దాదాపు 33లక్షల జనాభా కలిగిన మాదిగలకు 9% రిజర్వేషన్ కేటాయించడం అన్యాయం అన్నారు వెంటనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు 11% రిజర్వేషన్లు కేటాయించాలని డిమ్యాండ్ చేశారు అట్లాగే మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలి, అన్నారు లక్ష డప్పులు వెల గొంతుల మాదిగల సాంస్కృతిక ప్రదర్శన వుంటుందని మాదిగలు అందుకు సిద్దం కావాలని అన్నారు... ఈ కార్యక్రమంలో అంబెత్కర్ సంగం ఆద్యక్షులు యు రామేశ బాబు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా ఆద్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ డి వి ఎం సి మెంబర్ దస్తప్ప ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జి.చంద్ర శేఖర్, మదిగ హనుమప్ప మదిగ, కనకప్ప మదిగ, జి.సాయిలు మదిగ, కే. శివకుమార్ మదిగ, రమేష్ మదిగ, కృష్ణ మదిగ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త లేబర్ కోడ్స్ తో కార్మిక సంఘాల ఉనికికే ప్రమాదం సీఐటీయూ





జనసముద్రం మందమర్రి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి వివిధ అంశాలపై చేస్తున్న పోరాటాన్ని చూసి కాసిపేట్ రెండవ గనికి చెందిన పదికి పైగా కార్మికులు స్వతహాగా యూనియన్ లో చేరడానికి ముందుకు రావడం జరిగింది. వారికి కండువాకప్పి వేజ్ బోర్డు బుక్ ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్స్ తో కార్మిక సంఘాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా యూనియన్లన్నీ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి యూనియన్ వ్యవస్తను కాపాడుకోవడానికి,రాజకీయ జోక్యం నుండి సంస్థను కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించే విధంగా అన్ని యూనియన్లు ఏకమవడానికి ముందుకు రావాలని అన్నారు.ఇప్పటికే రాజకీయ జోక్యంతో యాజమాన్యం సైతం ఎటు తేల్చుకోలేకపోతున్నదని సంస్థ భవిష్యత్ తరాలకు అందించకుండానే ఆర్థికంగా నష్టాల్లోకి పోయి ఖాయిలా పరిశ్రమగా మారే అవకాశం ఉన్నందున గుర్తింపు సంఘం అన్ని యూనియన్లను సమన్వయం చేసుకుంటూ పోరాటానికి రూపకల్పన చేయాలన్నారు. సిద్ధాంతపరంగా విధానాల పరంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్న సంస్థ రక్షణ కొరకు కార్మికుల సంక్షేమం కొరకు యూనియన్లు ఏకమవ్వాలని కార్మిక వర్గాన్ని పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం యూనియన్లకు ఎంతైనా ఉన్నందున కార్మికులందరూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవ్వలని ఆయన కోరారు.కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని గెలిచిన సంఘాలను ప్రశ్నించకుండా కోడ్ ఆఫ్ డిసిప్లెన్ ను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష యూనియన్ లపై అడ్డుకోవడం సరికాదన్నారు. సంస్థను కాపాడుకోవడానికి లేబర్ కోడ్ల వల్ల జరిగే ప్రమాదాన్ని కార్మికులకు వివరిస్తూ కార్మికులను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గతంలో ఇదే గనిపై కేవలం ఒక వ్యక్తి ఆధారంగా యూనియన్ లో చేరుతున్నారని చెప్పిన వారికి సమాధానంగా సిఐటియు వ్యక్తిపై నడిచే యూనియన్ కాదని సిద్ధాంత పరంగా నడుస్తున్నదని వివరణ ఇచ్చారు.బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్ ల నాయకత్వంలో ఫిట్ సెక్రటరీ బుద్దె సురేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్,ల ఆధ్వర్యంలో ధరన్,రాజేష్,వంశీకృష్ణ, యశ్వంత్,స్వామి,శ్రీకాంత్ జాకీర్,ప్రవీణ్,శ్రావణ్ యూనియన్ లో చేరారు.రాష్ట్ర నాయకులు అరేపల్లి రాజమౌళి,నరహరి రావు,సీనియర్ నాయకులు అలవల సంజీవ్,మైన్ కమిటీ సభ్యులు కనకం రమేష్,అర్గనైజర్ రాజకుమార్, సురేష్ నాగరాజు, ప్రదీప్,మనోజ్, ప్రశాంత్,శ్రీనివాస్ కుమారస్వామి, రమేష్, శ్రీకాంత్,శ్రావణ్, రాజేష్, యశ్వంత్ లు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 02,మార్చి,2025

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు ప్రిన్సిపల్ వెంకటప్రసాద్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 01
ఉట్నూర్ లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట ప్రసాద్ తెలపారు. 5వ తరగతిలో 40సీట్లకు గాను మైనార్టీలకు 30, ఆసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసీలకు 1 సీటు కేటాయించడం జరుగుతుంది. 2020-25లో 4 వ తరగతి చదువుతున్న విద్యార్థులు అరుహులు. మైనారిటీ 'వారికి మొదటి దరఖాస్తుల వారిగా, నాన్ మైనార్టీ వారికి లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేస్తాము. 6,7,8 వ తరగతులలో పరిమిత సంఖ్యలో బ్యాక్లాకో మై నార్టి కేటగిరి సీట్లకు దరఖాస్తులు చేసుకోవలెను. విద్యార్థులకు నాణ్యమైన భోదన మరియు అన్ని రకాల వసతులు ఉచితం. అర్హత గల విద్యార్థులు ఆన్లైనే ద్వారా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని లేదా పాఠశాలకు నేరుగా వస్తే మెమో ధరఖాస్తు . చేస్తాము పూర్తి వివరాల కొరకు 7995057873,9906529525 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు .

# ఆర్మీ కళాశాల బీబీనగర్ మండలంలో కొనసాగించాలి





యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.01)
బీబీనగర్ మండలం నుండి ఆర్మీ కాలేజ్ ఘట్కేసర్ కి ఎందుకు తరలించారు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన.మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం అంకుషాపూర్ లోని సంక్షేమ మహిళ ఆర్మీ కళాశాల వద్ద ఉద్రిక్తత.కళాశాల ముందు బైఠాయించిన విద్యార్థినుల తల్లిదండ్రులు.బీబీనగర్ మండలంలోని సంక్షేమ మహిళ ఆర్మీ కళాశాలను అంకుశాపూర్ కి తరలింపు పై విద్యార్థి తల్లిదండ్రుల ఆగ్రహం.ఆర్మీ ప్రిపరేటరీ కాలేజీని భువనగిరి నుండి ఘట్కేసర్ కు ఎందుకు ? మార్చవలసి వచ్చిందని తల్లిదండ్రుల ప్రశ్నలు.ఆర్మీ కాలేజ్ అంటే వారు తీసుకునే ఆహారం డైట్ ప్రతిరోజు గ్రౌండ్ చేసే సౌకర్యాలు కలిగి ఉండాలి.మానసికంగా శారీరకంగా దూరంగా ఉండాలి కానీ అమ్మాయిలను చిన్న చూపు చూస్తూ అరకొర సౌకర్యాలతో నామ మాత్రపు కళాశాల.కళాశాల ముందు బైఠాయించిన విద్యార్థినిల తల్లిదండ్రులు,అరకొర సౌకర్యాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు

# మైలారం పాఠశాల ను సందర్శించిన మండల విద్యా శాఖ అధికారి.

## సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచన చేసిన యం.ఇ. ఓ.





జనసముద్రం న్యూస్,1మార్చి
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని మైలారం ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యా శాఖ అధికారి కె. రామయ్య తనిఖీ- పర్యవేక్షణలో భాగంగా శనివారం రోజున పాఠశాలను సందర్శించారు.
విద్యార్థినీ, విద్యార్థులు యూనిఫాం తో ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.
పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యం పరీక్షించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు మాతృభాష (తెలుగు) పై మమకారం కనబరుస్తూ విద్యనభ్యసించాలని మరియు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ లలో రాణించాలని కోరారు.
తదనంతరం పాఠశాల కు సంబంధించిన పలు రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు.
మండల విద్యాశాఖ అధికారి కె. రామయ్యతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, కె. అమర్ నాథ్, రాం. రాజయ్య, జి. మహేష్, కె. స్వప్న, ఎ. శ్రీవాణి, బి. రజిత, టి. సునిత తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో పీస్ సమావేశం ఏర్పాటు చేసిన ఎస్ హెచ్ ఓ పరశురాం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.01) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపాలిటీ పోలీస్ స్టేషన్లో ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ పందిరి పరశు రాం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు,అన్ని మతాల నాయకులతో పీస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీలో మత సామరస్యానికి ప్రతిగా నిలవాలని పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని. ఏదైనా సమస్య వచ్చినప్పుడు.పెద్ద మనసుతో ఆవేశానికి గురి కాకుండా సమస్య పరిష్కారం దిశగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని,ఏదైనా సమస్య వస్తే తనకు తెలియజేయాలని అన్నారు.రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ప్రార్థన మందిరాల దగ్గర ట్రాఫిక్ కి అంతరాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని,ముస్లిం సోదరులు తన దృష్టికి తెచ్చిన పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ జమ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్,అను భాయ్,జమ మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి నబి,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,ఘట్కేసర్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఇక్బాల్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు షకీల్,ఎంఏ.ఖలీల్,బిజెపి నాయకులు విక్రాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,క్రిస్టియన్స్ నాయకులు తిమోతి,నాయకులు ఎండి.సిరాజ్,జహంగీర్,ఖయ్యూం,అవుషాపూర్,అంకుషాపూర్,ఎదులబాద్ గ్రామాల నాయకులు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు నరసింహులు,ప్రభాకర్ రెడ్డి,శేఖర్,పోలీస్ సిబ్బంది.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్. తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్సే సేవాదళ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి వినతి పత్రం. ఇచ్చిన:-సేవాదళ్ పిట్టల బాలరాజ్



జనసముద్రం న్యూస్ (మార్చి.01) :
భువనగిరి పట్టణంలో హనుమాన్ వాడలో గుట్ట ప్రాంతం ఏరియాలో ఒక రెండు వందల మంది సమస్య వాటర్ సమస్య వేసవికాలం సందర్భంగా ఒక బోరు పైప్ లైన్ తో 3 ఏరియాలో వేసి మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు వినతి పత్రం ఇచ్చినాము సందర్భంగా. స్పందించి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమస్య పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు అలాగే రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ ఈరోజు ఆ ప్రాంతంలో వాటర్ సమస్య దాదాపు సంవత్సరం నుంచి ఉన్నది గతంలో మినీ ట్యాంక్ పైప్ లైన్ ఉండేది సిసి రోడ్ వేసి సందర్భంగా తొలగించడం జరిగింది ఆ తర్వాత అక్కడ ప్రజలకు పైపులైను బోరు మినీ ట్యాంక్ సమస్య ఏర్పడింది కాబట్టి అమ్మకుంట్ల పోయే రోడ్లో బోర్ వేసి అక్కడి నుండి పైప్ లైన్ ద్వారా ఫస్ట్ పాయింట్ ఆవుల లక్ష్మణ్ ఇంటిదగ్గర అలాగే మరొక లైన్ బోయిన్ కలమ్మ ఇంటిదగ్గర అలాగే తోటకూరి సత్తమ్మ ఇంటికాడ పైప్ వేసి వాటర్ సమస్య వేసవికాలం సందర్భంగా సమస్య పరిష్కరించాలని ఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి మజార్ బోనగిరి టౌన్ సేవాదళ్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్ ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.


# నాణ్యమైన విద్యకు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిదర్శనం-చైర్ పర్సన్ జయలక్ష్మి -ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.01)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అవార్డ్స్ ఎక్సెన్స్ వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏకె పాలెస్ ఘనంగా నిర్వహించారు.మార్చి 1-2025 విద్యలో అత్యుత్తమ ప్రతిభ చూపే రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తమ విద్యార్థులు మరియు అధ్యాపకులు విజయోత్సవాలను పురస్కరించుకొని అవార్డుఎక్సలెన్స్ వేడుకను ఘనంగా నిర్వహించింది. వేలాదిమంది తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరైన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం చేశారు.నాణ్యమైన విద్య ద్వారా గ్రామీణ ప్రాంతాలను సాధికారిక చేయడంలో పాఠశాల యొక్కముఖ్యతిరుగులేనినిబంధన ప్రదర్శించింది.
విద్యారంగం పట్ల మక్కువ గల విద్యావేత్త చైర్మన్ తీగల జయలక్ష్మి దర్శిని కథతో కూడిన నాయకత్వంలో ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లా విద్యారంగాన్నిచాలామెరుగుపరిచింది.అత్యున్నతమైన సౌకర్యాలు,అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా పాఠశాల గ్రామీణ మరియు పట్టణ విద్య మధ్య అంతరాన్ని తగ్గించింది.
ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,అతిధులుగా విద్యావేత్త అంజలి గుప్తా,డిఇఓ సత్యనారాయణ,విశిష్ట అతిథులుగా తెలంగాణరాష్ట్ర తెలంగాణ అధ్యక్షులు మధుసూదన్, మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చదువులో ఎక్కడ ఏకాగ్రత నిబద్ధత అంకితభావానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఎదగడానికి ఇతరులకు సహాయం చేసేలా ప్రోత్సహించారు ప్రముఖ విద్యావేత్త బాలాజీ విజయాతలను అభినందించి పాల్గొన్న వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచారు.ఈ అవార్డు ఎక్సలెన్సీ ముఖ్యంగా పిల్లలకు హాజరు పట్ల క్రమశిక్షణ స్పీడ్ మ్యాచ్ ఇడాక్ ప్రోగ్రాం అబాకస్ మరియు కమ్యూనికేషన్ స్కిల్లో ప్రతిభపరచినటువంటి విద్యార్థులకు అవార్డ్స్ ఇచ్చి,రంగోలి మాస్టర్ పోటీల్లో పాల్గొన్న తల్లిదండ్రులకు కూడా అవార్డులు పంపిణీ చేశారు.రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్లో జరిగిన స్పోర్ట్స్ లో ఏ హెచ్ పి ఎస్ ప్రధాన షీల్డ్ గెలుచుకోవడంతో పాఠశాల యొక్క స్పోర్ట్స్ మీట్ ముగిసింది ఆ తర్వాత ఐఐటి విద్యార్థులు రన్నర్ అప్పగా నిలిచారు.ఈ కార్యక్రమంలో నృత్యాలతో సహా విద్యార్థుల వినోదభరితమైన ప్రదర్శనలు మరియు అందరినీ అలరించారు భవిష్యత్ తరాల మనస్సులను రూపొందించడంలోకీలకపాత్ర పోషించారు.
నాణ్యమైన విద్యకు పాఠశాల యొక్క నిబద్ధత కారణంగా ఈ ప్రాంతంలో అకాడమిక్ ఎక్సలెన్సు కేంద్రంగా రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఖ్యాతి గడించింది విద్య ద్వారా గ్రామీణ ప్రాంతాలకు సాధికారత కల్పించడం ద్వారా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీవితాలను మార్చడమే కాకుండా దేశం యొక్క ఎదుగుదల మరియు అభివృద్ధికి దోహదపడుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,టిపిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్,ప్రెసిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డీన్ డాక్టర్ వెంకట్,అడ్మిన్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,ప్రిన్సిపల్స్ మరియు అధ్యాపకులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల్లో డిగ్రీ పట్టా లేదూ... ఓటూ...లేదు.

## బాల్యదశ నుండి బడి అంటే తెలవని "సైకో" కి గిన్నిస్ రికార్డులో చోటేలా... ?








జనసముద్రం న్యూస్,మార్చి1
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలోని ఓ వ్యక్తి వింత చేష్టల పై సర్వత్రా గుసగుసలు వినబడుతూనే ఉన్నాయి. పట్టభద్రుల్లో కనీసం డిగ్రీ పట్టా లేదు. కనీసం ఓటు హక్కు కూడా నోచుకోని వైనం పై సర్వత్రా తీవ్ర ఉత్కంఠం నెలకొంది.
డప్పు గిన్నె , గిన్నీస్ రికార్డు అంటూ పైశాచిక ఆనందం పొందుతూ ఉండడం గమనార్హం.
సచ్చిన కాడ దండ వేసి డప్పు వాయిస్తూ ఉండడం మరో విశేషం.
జమ్మికుంట మున్సిపల్ (టౌన్) పరిధిలో ఎవరైనా మరణిస్తే గుత్తాలు పట్టడం, కమీషన్లు తీసుకోవడం అతనికి ఆనవాయితీగా మారింది.
విద్యా వంతుల పట్ల, ఉద్యోగులపట్ల అసభ్యంగా మాట్లాడడం, తోటి వారి ని కించ పరచడం ఓ సైకో లాగా వ్యవహారం చేయడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. జమ్మికుంట పట్టణంలో జనం ఉన్నచోట డప్పు వాయిస్తూ తన మూడత్వంతో కళ్ళు మూసుకోవడం విడ్డూరంగా ఉంది. బాల్య దశ నుండి బడికి వెళ్లకుండా బహు రూపంలో వేషాలు వేస్తూ గురుకుల సీట్లు ఇప్పిస్తానంటూ పలువురి దగ్గర నగదు రూపంలో వసూళ్ళు చేయడం పై విమర్శలకు దారి తీస్తుంది.

**ఈ డప్పు, గిన్నె, గజ్జె ఏమాత్రం**

అంబేద్కర్ ఇవ్వక ఊరికో బడి మాత్రం ఉండాలని సూచించారు. 32 డిగ్రీలు సంపాదించిన ప్రపంచ మేధావి, భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని చదువుపై దృష్టి కేంద్రీకరించి, భవిష్యత్తును పునర్నిర్మాణం చేసుకోవాలని, సభ్య సమాజంలో ముందు కు దూసుకువెళ్లాలని సూచించే వ్యక్తి తన అల్ప బుద్ధి తో, మూఢ నమ్మకంతో డప్పు గిన్నె, గజ్జె, అంటూ అడుక్కొనే గలీజ్ పని తో యువతను పెడదారి పట్టిస్తున్నాడు.
సభ్య సమాజం కళ్ళు తెరిచి అతడు చేసే వ్యాఖ్యలకు దూరంగా ఉండి నేటి యువత చదువుతో భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళాసామాజికకార్యకర్త రాం. పద్మ సూచించారు.

# స్వపరి పాలన దినోత్సవం వేడుకలు



జనసముద్రం న్యూస్ మార్చి 3
హుజూర్నగర్ నియోజకవర్గ
ప్రాథమికోన్నత పాఠశాల లక్కవరం నందు ఈరోజు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు గా అదే విధంగా విద్యాశాఖ మంత్రి ,కలెక్టరు ,డిఇఓ, ఎంఈఓ ,తదితర పాత్రలలో పోషిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమం లో హెచ్ఎం బిల్లా రామనాథం గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది .
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిఉపాధ్యాయులు పాఠశాలచైర్మన్. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, .సిఆర్పి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .
విద్యాశాఖ మంత్రిగా R.స్వాతిక కలెక్టర్గా Rవిక్కీ,డీఈవోగా P.శ్రీనిధి,ఎంఈఓ గాSఅఖిల,హెచ్ఎంగాRరితికఅటెండర్గా.J.హరీష్తదితరులువ్యవహరించారు ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పెనుగొండ శ్రీనివాస్ గారు విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు చక్కటి క్రమశిక్షణను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బసవ లింగేశ్వర స్వామి సప్తదశ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.01)
జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని దంతూరి గ్రామంలో నిర్వహింపబడుతున్న శ్రీ బస్వ లింగేశ్వర స్వామిసప్త దశ వార్షికోత్సవ కార్యక్రమంలో శనివారం రోజున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేను సాదరంగా స్వాగతించి, సన్మానించారు.అనంతరంఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. వెంట కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్,గ్రామ నేతలు మాకోల్ శ్రీనివాస్ తో పాటు గ్రామ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధుల కేటాయించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

## విలాసాగర్ గ్రామం లో విషాదం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 మార్చి
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం వ్యక్తి మృతి నొందగా గ్రామం లో విషాద చాయలు నెలకొన్నాయి.
**వివరాల్లోకి వెళ్లితే :** తేదీ: 01/03/ 2025 శనివారం రోజున ఫిర్యాదు దారులు ఇలవేణి రమ్య భర్త: ప్రశాంత్ వయసు: 28 కులము ముదిరాజు గ్రామం: విలాసాగర్ అను ఆమె జమ్మికుంట పి.ఎస్.కి వచ్చి తన భర్త ఇలవేణి ప్రశాంత్ తండ్రి ఓదెలు వయసు: 32 కులము ముదిరాజ్ గ్రామం: విలాసాగర్ అనునతను తన ట్రాక్టర్ పై సొంత పని నిమిత్తం విలాసాగర్ నుండి జమ్మికుంటకు వస్తుండగా మార్గమధ్యలో ధర్మారం విలేజ్ వద్ద కి చేరుకోగానే ట్రాక్టర్ యొక్క కుడి టైరు పగలగా ట్రాక్టర్ కుడి వైపుకు లాగి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న కెనాల్ లో బోల్తాపడింది. ట్రాక్టరు ఇంజన్ వెనుక భాగం నా భర్త చాతిపై పడి శరీరం లోపల తీవ్రమైన గాయాలయి మరియు తలకు కుడి భాగంలో బలమైన గాయం అవ్వడం వల్ల తన భర్తని జమ్మికుంట లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తన భర్త ఇలవేణి ప్రశాంత్ చనిపోయినాడు అని తెలుపగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.

# చేనేత పట్టు వస్త్రాలను స్వామికి సమర్పించేందుకు యాదగిరిగుట్టకు బయలుదేరిన పోచంపల్లి చేనేతలు

## స్వామివారి-అమ్మ వార్ల కల్యాణోత్సవానికై పద్మశాలి మహా జన సంఘం ఆధ్వర్యంలో చేనేత పట్టు వస్త్రాలు

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.01)

భూదాన్ పోచంపల్లి:-రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యతగలశ్రీలక్ష్మీనరసింహస్వామిబ్రహ్మోత్సవాల లో స్వామివారి -అమ్మవార్ల కల్యాణోత్సవానికి చేనేతకు ప్రసిద్ధిగాంచిన భూదాన్ పోచంపల్లి ఇక్కత్ చేనేత పట్టు వస్త్రాలను సమర్పించేందుకు శనివారం రోజున భూదాన్ పోచంపల్లి నుండి చేనేతలు యాదగిరిగుట్టకు బయలుదేరి వెళ్లారు.గత కొన్ని ఏళ్లుగా స్వామివారి బ్రహ్మోత్సవాలు భాగంగా స్వామివారి-అమ్మవార్ల కళ్యాణోత్సవానికి భూదాన్ పోచంపల్లికి చెందిన పద్మశాలి మహా జన సంఘం ఆధ్వర్యంలో చేనేత పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుంది.దీనిలో భాగంగానే శని వారం నాడు చేనేత పట్టు వస్త్రాలు సమర్పించేందుకు స్థానిక శ్రీమార్కండేశ్వర స్వామి దేవాలయం నుండి



యాదగిరిగుట్టకు చేనేతలు వెళ్లారు.గుట్టలో తాము తీసుకెళ్లిన
వస్త్రాలను ఆలయ అధికారులకు అందజేస్తారు.గత పది రోజులుగా స్థానిక భజన సంఘం భవనంలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులు ఈ వస్త్రాలను చేనేత మగ్గాలపై నేయడం (రూపొందించడం) జరిగింది.సనాతన ధర్మం ప్రకారం హరికి అత్తింటివారలముగా,సిరికి పుట్టింటివారలముగా పేరొందినపద్మశాలి వంశస్తులము శ్రీహరి అమ్మవార్ల కళ్యాణానికి స్వయంగా పట్టు వస్త్రాలను తయారు చేసి,బహుకరిస్తున్నామని భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహా జన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు తెలిపారు.కల్యాణోత్సవానికి అమ్మవారికి అలంకరించేందుకై2పట్టు చీరలను రూపొందించడం జరిగిందన్నారు.ఇందులో 1పరోపల్ రంగు కొంగుతో కూడిన చిలుక పచ్చ చీర,మరొకటి పరోపల్ రంగు కొంగు హాఫ్ వైట్ చీరే అని తెలిపారు. అలాగే స్వామివారికి పట్టు పంచె, పట్టుశాలువా ను సమర్పించేందుకు తీసుకెళు తున్నట్టు శ్రీరాములు తెలిపారు.ప్రతి యేడు బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ రోజున ఆలయ అధికారులకు సమర్పిస్తున్నట్టు తెలిపారు.

# గ్రామాలలో రైతులుకాల్వల ద్వారా చెరువులకు నీళ్లు వచ్చేలాగా చర్యలు చేపడతా







- గ్రామాల్లో కాలువ పై బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తా..
- చెరువులు కుంటలు నింపడానికి కాల్వల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,భువనగిరి: శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బస్వాపురం ప్రాజెక్టు నుండి గచ్చుబాయి చెరువు కేసారం చెరువు బాలంపల్లి చెరువు చందుపట్ల చెరువు కుమ్మరిగూడెం చెరువు వీరవెల్లి చెరువులు నింపడానికి ఉన్న సమస్యలపై కాలువ వెంట పర్యటించడం జరిగింది ముత్తిరెడ్డిగూడెం దగ్గర రైతులతో మాట్లాడి రైతుల యొక్క సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పి తాత్కాలిక మరమ్మతులు చేస్తాము అని చెప్పి గచ్చుబాయు చెరువు నింపడానికి రైతులందరూ సహకరించాలని చెప్పి ఎమ్మెల్యే రైతులందరూ కూడా సంతోషంగా మా యొక్క భూములకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు . అట్టి దాన్ని తాను త్వరలో వీలైనంత త్వరలో అట్టి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని చెప్పి వారికి హామీ ఇవ్వడం జరిగింది అక్కడి నుండి చెరువు దగ్గర రైతులతో మాట్లాడి అక్కడ కూడా రోడ్డు కటింగ్ చేసి గచ్చుబాయ్ చెరువుకు నీళ్లు వెళ్ళడానికి రైతులతో మాట్లాడి వారిని కూడా ఒప్పించడం జరిగింది వెంటనే అక్కడ ఉన్న అధికారులను పిలిచి కాలువ పనులు ప్రారంభించి గచ్చుబాయ్ చెరువుకు నీళ్లు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు చెప్పి వారిని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గ్రంధాలయ చైర్మన్ అవేస్ ఛీస్తి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ మాజహర్ అలాగే షాగంటి రామచంద్ర పల్లెర్ల యాదగిరి అవిశెట్టి పాండు కాయితి వెంకటరెడ్డి సామల రవీందర్, ఫకీర్ కొండల్ రెడ్డి, నాయకులు ప్రాజెక్టు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి (ప్రైవేట్ కంపెనీ పవర్ మేక్)ను తొలగించాలి:

## హెచ్ఎంఎస్ యూనియన్ నాయకుల డిమాండ్:

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 1:
జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్న (ప్రైవేట్ కంపెనీ) పవర్ మేక్ ను వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని ఆ కంపెనీపై చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు, హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం 75 రోజులు పవర్ మేక్ కంపెనీ ఆధ్వర్యంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ షట్ డౌన్ పనులు చేపట్టగా సరైన విధంగా చేపట్టకపోవడం వల్ల జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ కు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని, పవర్ మేక్ కంపెనీ అవగాహన రాహిత్యం వల్ల బాటమ్ యాష్ కుప్పకూలే పరిస్థితి ఉందని, షట్ డౌన్ చేపట్టినప్పుడు ప్రతి రోజు 700 మంది తో షట్ డౌన్ పనులనునిర్వహించిన ఆపరేషన్ మెయింటినెన్స్ చేయడంలో పవర్ మేక్ కంపెనీ విఫలమైందని, అనుభవం లేని పవర్ మేక్ కంపెనీకి సంబంధించిన హెచ్ ఓ డి లకు కోట్ల రూపాయల జీతం చెల్లిస్తూ హెచ్ ఓ డి ల అవగాహన రాహిత్యం వల్లనే జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు




తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఈ మధ్యకాలంలో పవర్ మేక్ కంపెనీ నిర్లక్ష్యం వల్ల పనిచేసే స్థలాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని షట్ డౌన్ జరిగే ఆరు నెలలు కాకముందే బాటమ్ యాష్ లో వేసిన కోట్ల రూపాయల విలువచేసే డోర్ ఇంక్లూజర్, ఫీడ్ గెట్, హపర్ పరికరాలు ధ్వంసం కావడం జరిగిందని, నాసిరకం పనులు అవగాహన లేమి పవర్ మేక్ కంపెనీ హెచ్ ఓ డి ల మెయింటెనెన్స్ వల్ల సింగ రేణి సంస్థకు భారీ నష్టం వాటిల్లుతుందని పవర్ మేక్ కంపెనీ నిర్లక్ష్యం వల్ల బాటమ్ గేట్స్ కుప్పకూలి భారీ ప్రమాదం జరిగే అవకాశాలు అవకాశాలు ఉన్నాయని, కొంతమంది అధికారులు పవర్ మేక్ కంపెనీ తో కుమ్మక్కై పవర్ మేక్ కంపెనీ ఆగడాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా జాగ్రత్త పడుతున్నారని దీంతో పవర్ మేక్ కంపెనీ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను త్రిశంకు స్వర్గంల మారిందని , సింగరేణి సీఎండి వెంటనే స్పందించి పవర్ ప్లాంట్ లో ప్రమాదాలకు కారణమైన పవర్ మేక్ కంపెనీ నుండి సంస్థకు జరిగిన నష్టా న్ని రికవరీ చేసి పవర్ మేక్ కంపెనీ కాంట్రాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు, గతంలో సింగరేణి పవర్ ప్లాంట్ కాంట్రాక్టు స్టీగ్ కంపెనీ నిర్వహించినప్పుడు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అన్ని రంగాలలో మొదటి స్థానంలో ఉండగా (2020) సంవత్సరం నుండి పవర్ మేక్ కంపెనీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆరో స్థానానికి పడిపోవడం జరిగిందన్నారు, ఇప్పటికైనా జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లో ప్రభుత్వ రంగ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో లాంటి ప్రభుత్వ రంగ సంస్థలకు కీలక బాధ్యతలు అప్పజెప్పాలని, పవర్ మేక్ కంపెనీకి సహకరించి న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు

# బోరుబావి విషయంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన కాంట్రాక్టర్లు,అధికారులు

- అక్రమ బోరుబావి వేసారని ఆవేదన వ్యక్తం చేసిన రైతు
- పుట్టపర్తిలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన బాధిత రైతు రమేష్ రెడ్డి

పుట్టపర్తి, జనసముద్రం న్యూస్,మార్చి 01 :- చిలమత్తూరు మండల పరిధిలోని చిన్నన్నపల్లి గ్రామంలో వున్న గోవిందరెడ్డి కుమారుడు రమేష్ రెడ్డి అను నేను సర్వే నంబర్ 699-5 గల తన పొలంలో గత 40 సంవత్సరాల నుంచి తన వ్యవసాయ భూమిలో బోరు వేసుకుని పలు రకాల పంటలు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని,నా కుటుంబ పోషణకు ప్రధాన జీవనాధారం ఈ పొలం మీదే ఆధారపడి ఉన్నామని, అయితే మా భూమికి పక్కనే ఉన్న అదే గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ గంగాధరప్ప వారి కుమారులు దౌర్జన్యంగా నా బోరు బావికి అతి దగ్గరలోనే వాళ్లు కూడా వారి పొలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బోరు బావి వేశారని శనివారం శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు రైతు గోవిందరెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ ఒక వ్యవసాయ భూమిలో ఒక బోరు బావి పక్కన



ఇతరులు మరొక బోరు బావి తవ్వాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పకుండా 150 అడుగుల నుంచి 200 అడుగుల వరకు దూరం ఉండాలన్నారు.అయితే అదే గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ,గంగాధరప్ప వారి కుమారులు దౌర్జన్యంగా తన బోరు బావికి అతి దగ్గర సమీపంలోనే బోరు తవ్వించడం వల్ల తనకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆరోపించారు.ప్రస్తుతానికి మా వ్యవసాయ భూమిలో రేషం మరియు మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నానని,ఇప్పుడు పక్కన పొలం వారు బోరు వేయడంతో నా బోరు బావిలో నీరు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికే దాదాపుగా పెట్టుబడి 2 లక్షల



దాకా పంటపై పెట్టుబడి పెట్టానని, నేను ఉన్న పరిస్థితుల్లో పూర్తిగా నష్టపోతానని తెలిపారు.ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకి పలుమార్లు తెలియచేసిన కూడా చర్యలు శూన్యం అన్నారు.కావున జిల్లా అధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.లేనిపక్షంలో పంటలకు పెట్టిన అప్పులు తీర్చలేక మా కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడమే మాకు శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అమలు జరిగినప్పుడే మాదిగ అమరుల ఆత్మకు శాంతి

## ఎంఎస్పీ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.01)
జనసముద్రం న్యూస్ భువనగిరి:



ఆగస్టు 1న ఎస్సీల వర్గీకరణ కనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అది మాదిగ అమర వీరులకు అంకితమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారని ఎమ్మెస్పి,ఎమ్మార్పియస్ నాయకులు అన్నారు.శనివారం రోజున భువనగిరి పట్టణంలోని మహనీయ డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర ఎమ్మెస్పి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు,ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటంలో మాదిగ బిడ్డలు తమ ప్రాణాలు జాతి భవిష్యత్తు కోసం అర్పించారని ఆ అమరుల త్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధించామని అన్నారు.ప్రాణ త్యాగం చేసిన అమరులను త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి ఒకటి న మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతామని ఆయన తెలిపారు.ఎస్సీ వర్గీకరణ ఏ బి సీ డి లుగా శాస్త్రీయంగా అమలు జరిగినప్పుడే అమరులకు నిజమైన నివాళి అని అమలు జరుగేదాకా మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,యం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ,సీనియర్ నాయకులు పందుల భిక్షపతి మాదిగ,గజ్జెల్లి పవన్ మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,జాలిగాం రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...

## అఖండ జ్యోతి యాత్ర కు స్వాగతం సుస్వాగతం పలికిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
భువనగిరి పట్టణంలోని శనివారం 31 వ ఆకండ జ్యోతి యాత్రలో వివేరా హోటల్ వద్ద భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాత్ర చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, అఖండ జ్యోతి యాత్ర పట్టణ అధ్యక్షులుపకీరు కొండల్ రెడ్డి స్వాగతం పలికి స్వాగతం పలికినారు, శాసనసభ్యులు ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగింది, యాత్రనుద్దేశించి బోనగిరి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతోనే ఉండాలని ఎమ్మెల్యే గారు భగవంతుని కోరుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ బర్ మున్సిపల్చైర్మన్లు,బర్రె జాంగిర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణఅధ్యక్షులు కూర వెంకటేష్, అఖండ జ్యోతి సభ్యులు దేవరకొండ నరసింహ చారి, చందుపట్ల విశ్వేశ్వరరావు, ఎస్పీ ఉపేందర్ రావు, దిడ్డి బాలాజీ, సద్ది రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళి



జనసముద్రం న్యూస్ భీమారం మార్చి 1:
మాదిగ రిజర్వేషన్ హక్కుల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుల ఆధ్వర్యంలో భీమారం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గాలి పెల్లి సత్యనారాయణ, తగరం మొండి, కదారి రాజేష్, బిజెపి నాయకులు గాలి పెల్లి నాగభూషణం, ఆవిడపు సురేష్, రెడ్డి జాగృతి నాయకులు కొత్త సత్తిరెడ్డి, యాదవ సంఘం కొమ్ము విజయరాజ్, వేల్పుల కొమురయ్య, చేగుంట శ్రీనివాస్, గాలి పెల్లి శ్రీనివాస్, తైదల నరేందర్ పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల పరిశీలన





జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 1:
జైపూర్ మండలంలోని రామారావు పేట గ్రామంలో జరుగుతున్న స్కూల్ కాంపౌండ్ వాల్ వర్క్, గ్రామపంచాయతీ నర్సరీ, క్యాటిల్ షెడ్ , కోకోనట్ ప్లాంటేషన్, ఫార్మషన్ రోడ్, ఉపాధి హామీ పనులను శనివారం రోజున జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ పరిశీలించారు,
ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ మాట్లాడుతూఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు 300 రూపాయలు కూలీ వచ్చేలా కొలతలు తీయాలని, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీలో మొక్కలు ప్రతిరోజు నిర్వహించాలని, క్యాటిల్ షెడ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు, వారి వెంట ఉపాధి హామీ ఏపీవో, ఈసీ, టి ఏ, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు

# గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.01)
జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండలం గూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది.
ఈసందర్భంగాఏర్పాటుచేసినసమావేశంలోప్రధానోపాధ్యాయులు గాయం బాల రెడ్డి మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి పౌరులని,ఏ దేశభవిష్యత్తుఅయినాతరగతి గదుల్లో రూపొందించబడుతుందని, మంచి పౌరుడిగా రూపుదిద్దబడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా వి.శ్రీజ,డీఈవోగాకె.శ్రీహిత,ఉపావిద్యాధికారిగాబి.వినయ్,హెడ్మాస్టర్గావి. లక్ష్మిరేణుక,ఎంఈఓగా ఆర్.శివాని,సర్పంచ్ గా సిహెచ్.మేఘన,ఏపిసి చైర్మన్ గా ఎన్.ప్రవళిక,ఉపాధ్యాయులుగా వ్యవరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి.నర్సిరెడ్డి,కె.జ్యోతి,విద్యుల్లత,ముక్కెర్ల యాదయ్య, శ్రీనివాస్,ఉమా,అశోక్ రెడ్డి,ఎస్.కుమారస్వామి,మమత,అనిత,బాపూరాజు,శశికళ,రాజేశ్వరి తదితరులు విద్యార్థులను అభినందించారు.